


సూర్య
తెలుగు దినపత్రిక
www.suryaa.com
19 వ వసంతంలోకి ...

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

శనివారం,10 జనవరి 2026
8 పేజీలు


## భూమికే 'రాజముద్ర'..

# రైతుకే సర్వహక్కు !



ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు..మీ ఆస్తిపై మీకే అధికారం

- వ్యక్తిగత ఫోటోలు తొలగింపు: అధికారిక ముద్రతో కొత్త పాసుపుస్తకాలు
- బ్లాక్ చైన్ టెక్నాలజీతో రికార్డుల భద్రత.. ఇక ట్యాంపరింగ్ అసాధ్యం
- రాయవరం సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం

**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :**

రాష్ట్రంలోని ప్రతి అంగుళం భూమికి ప్రభుత్వం భరోసా ఇస్తుందని, రైతుల భూములను లాక్కోవడం ఎవరి తరమూ కాదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఘంటాపథంగా చెప్పారు. శుక్రవారం తూర్పుగోదావరి జిల్లా రాయవరంలో నిర్వహించిన 'మీ భూమి – మీ హక్కు' బహిరంగ సభలో ఆయన కొత్త పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేశారు. గత ప్రభుత్వం రైతుల భూములపై తన సొంత ఫోటోలు వేసుకుని అహంకారాన్ని ప్రదర్శించిందని, ఆ వ్యవస్థను ప్రక్షళన చేసి రాజముద్రతో అధికారిక రికార్డులను రైతులకు అప్పగిస్తున్నామని సీఎం ప్రకటించారు.

**హక్కు పత్రం.. అభయ పత్రం!..**గత పాలనలో తెచ్చిన 'ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్' ద్వారా ప్రజల భూములకు ముప్పు వాటిల్లిందని చంద్రబాబు విమర్శించారు. "రైతుల ఆస్తుల

- తరువాయి 2లో..




## సంక్రాంతి అంటే.. సంస్కృతి,సాంప్రదాయం

# గుర్తుకు రావాలి..






- గోదావరి జిల్లాల్లో సంక్రాంతి అంటే పందెం, జూదం అనే మాట పోవాలి
- సంక్రాంతి ఉత్సవాలకు పిఠాపురం చిరునామా కావాలి
- కులాల మధ్య చిచ్చు పెడితే ఉపేక్షించను
- లా అండ్ ఆర్డర్ విషయంలో పోలీసులు కఠినంగా వ్యవహరించాలి
- పొత్తులను బలహీనపరిచేలా కూటమి నాయకులు మాట్లాడొద్దు
- పీటికాపుర సంక్రాంతి సంబరాల్లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్
- రూ.186 కోట్ల పనులకు శంకుస్థాపనలు, రూ.26 కోట్ల పనులకు ప్రారంభోత్సవాలు

- మిగతా 2 లో..




## కాకినాడ స్మార్ట్ సిటీలో నిబంధనలకు తూట్లు



### ప్రాణ సంకటంగా మారిన

# 'లిక్కర్ కోట'!




- అనుమతులు లేకుండా అదనపుపై అంతస్తులు -సెక్షన్ 452 ధిక్కరణ
- ఒకే దారిలోంచి మద్యం షాపు,బార్... ఎక్సైజ్ చట్టాలకు తిలోదకాలు
- గాలికి ఫైర్ సేఫ్టీ - వినియోగదారుల ప్రాణాలు పణంగా
- జిల్లా కలెక్టర్ జోక్యం కోరుతున్న నగరవాసులు!

అధికార బలం.. పరాయి జిల్లా నేతల అండ... వెరసి కాకినాడ నగర నడిబొడ్డున నిబంధనలకు పాతర వేస్తూ అక్రమ నిర్మాణం వెలుస్తున్నాయి.అటు మున్సిపల్ అనుమతులు లేవు.. ఇటు అగ్నిమాపక భద్రత జాడలేదు. ఒకే భవనంలో ఎక్సైంజ్ చట్టాలను అపోహస్యం చేస్తూ మద్యం దుకాణం,బార్లను నిర్వహిస్తూ సామాన్యుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. అధికారులు ఉదాహరణ వెనుక భారీగా చేతులు మారినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనిపై ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో అందించిన క్షేత్రస్థాయిలో పరిశీలనాత్మక కథనం.

- మిగతా 2 లో..

**ఉమ్మడిగోదావరి జిల్లాల సూర్య బ్యూరో :**

# కాకినాడ స్మార్ట్ సిటీలో నిబంధనలకు తూట్లు

**ఉమ్మడిగోదావరి జిల్లాల సూర్య బ్యూరో :** పర్యాటక రంగంలో స్మార్ట్ సిటీగా వెలుగొందుతున్న కాకినాడ నగరం, ఇప్పుడు అక్రమ నిర్మాణాలకు, నిబంధనల ఉల్లంఘనలకు చిరునామాగా మారుతోంది. నగర నడిబొడ్డున ఉన్న మెయిన్ రోడ్డులో ఒకే భవనంలో కింద అంతస్తులో 'వాక్-ఇన్ స్టోర్' మొదటి అంతస్తులో 'బార్' నిర్వహిస్తూ.. దానిపై అక్రమంగా అంతస్తులను నిర్మిస్తున్న వైనం పెను సంచలనంగా మారింది. రాజకీయ అండదండలతో సాగుతున్న ఈ వ్యవహారంపై అధికార యంత్రాంగం ఉదాసీనంగా వ్యవహరించడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.



**మున్సిపల్ చట్టం సెక్షన్ 452, 461 ధిక్కరణ:** మున్సిపల్ కార్పొరేషన్ చట్టం ప్రకారం అనుమతి పొందిన ప్లాన్ కంటే ఒక్క అంగుళం ఎక్కువ కట్టినా అది అక్రమమే. ఇక్కడ పాత ఎన్‌వోసీలను అడ్డుపెట్టుకుని, ఎటువంటి ముందస్తు అనుమతులు లేకుండా అదనపు అంతస్తులు నిర్మించడం సెక్షన్ 452ప్రకారం చట్టవిరుద్ధం. నిబంధనలకు విరుద్ధంగా పిల్లర్లు లేస్తున్నా టౌన్‌ప్లానింగ్ అధికారులు కనీసం నోటీసులు ఇవ్వకపోవడం గమనార్హం.

**ఎక్సైజ్ చట్టం: సెక్షన్ 13&34 ఉల్లంఘన:** ఏపీ ఎక్సైజ్ నిబంధనల ప్రకారం రిటైల్ మద్యం దుకాణానికి, బార్‌కు మధ్య ఎటువంటి అంతర్గత సంబంధంఉండకూడదు. కానీ ఇక్కడ వాక్-ఇన్ స్టోర్ నుంచి నేరుగాబార్‌లోకి వెళ్లేలా రహస్య మార్గాలు ఏర్పాటు చేశారు. ఇది ఎక్సైజ్ చట్టం సెక్షన్ 13, 34 ప్రకారం తీవ్రమైన నేరం.

**మృత్యుకూపంగా భవనం - ఫైర్ సేఫ్టీ గాలికి:** వందలాది మంది వినియోగదారులు ఉండే ఈ భవనంలో కనీస అగ్నిమాపక భద్రత లేదు. కేవలం ఒకే ఒక లిఫ్ట్, ఇరుకైన మెట్ల దారి మాత్రమే ఉండటం అత్యంత ప్రమాదకరం. అగ్నిప్రమాదం సంభవిస్తే అది భారీ ప్రాణనష్టానికి దారితీసే అవకాశం ఉంది.

ఇది బిఎన్ఎస్ సెక్షన్ 125 (గత ఐపిసి 336) ప్రకారం ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించే చర్యగా పరిగణించబడుతుంది.తక్షణమే జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ స్పందించి,ఈ అక్రమ నిర్మాణాన్ని తనిఖీ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని నగరవాసులు డిమాండ్ చేస్తున్నారు.

# సంక్రాంతి అంటే.. సంస్కృతి,సాంప్రదాయం గుర్తుకు రావాలి...

పిఠాపురం,మేజర్‌న్యూస్ :సంక్రాంతి అంటే మన సంస్కృతి,సాంప్రదాయం గుర్తుకు రావాలని, గోదావరి జిల్లాల్లో సంక్రాంతి అంటే..కోడిపందాలు,జూదంఅనే నానుడి పోవాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. పిఠాపురం ఆర్ఆర్ బిహెచ్ ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో మూడు రోజుల పాటు నిర్వహించనున్న పీఠికాపుర సంక్రాంతి మహోత్సవాలలో భాగంగా మొదటిరోజు ఉత్సవాల్లో... పిఠాపురం స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పాల్గొని మొదటి రోజు ఉత్సవాలను జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. పిఠాపురం నియోజకవర్గంలో రూ.186 కోట్ల విలువైన పనులకు శంకుస్థాపనలు, రూ. 26 కోట్ల నిధులతో పూర్తయిన పనులకు ప్రారంభోత్సవాలు చేశారు. సంస్కృతి సాంప్రదాయ ప్రదర్శనలను తిలకించారు. వివిధ శాఖలవారు ఏర్పాటు చేసిన స్టాల్స్ సందర్శించారు.

బహిరంగ సభలో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ...తెలుగు లోగిళ్లను వెలుగు వాకిళ్లుగా మార్చే ముచ్చటైన పండగ సంక్రాంతి అని, సంక్రాంతి అనేది ప్రత్యేకంగా ఒక మతానికి నిర్దేశించిన పండుగ కాదని, మన సనాతన ధర్మ మూలాల్లో చెప్పే ప్రకృతి ఆరాధన పండుగ అని, ఎన్నో ఆచారాలు, సంప్రదాయాలు, సంస్కృతులు, వైజ్ఞానికపరమైన అంశాలు ఈ వేడుకలో దాగి ఉన్నాయన్నారు. పండుగలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని, సంక్రాంతి అంటే కోడిపందాలు, పేకాట, ఇతర జూదాలను కాదన్నారు. మన మూలలను మనం మరిచిపోతే సంస్కృతి దారి తప్పుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంక్రాంతి నుంచి కోడిపందాల్లో కోట్ల రూపాయలు చేతులు మారాయి అనే మాటలు పోవాలని, శ్రమైక జీవన సౌందర్యానికి సంక్రాంతి వేదిక కావాలని ఆకాంక్షించారు. పిఠాపురం చాలా కీలకమైన శక్తి పీఠం. శ్రీపాద శ్రీవల్లభుడు వెలసిన నేలని, ఏ రోజు కూడా సినిమాల్లో నటించాలి, రాజకీయాల్లో పోటీ చేయాలని అనుకోలేదని, అలాగే పిఠాపురం నుంచి పోటీ చేస్తానని కలలో కూడా ఊహించలేదని, అంతా ఆ భగవంతుడి సంకల్పం అన్నారు..

గత ఏడాది రూ. 308 కోట్లతో అభివృద్ధి పనులు : పవన్ కళ్యాణ్

గత 18 నెలల్లో పిఠాపురం అభివృద్ధికి ఎన్నో కార్యక్రమాలు చేపట్టామని, గత ఏడాది దాదాపు రూ. 308 కోట్లతో అభివృద్ధి పనులు చేపడితే... ఈ ఏడాది రూ.211 కోట్లతో మరిన్ని అభివృద్ధి పనులు చేపడుతున్నామని, గత ప్రభుత్వ పాలనలో ఇంత ఖర్చు చేసి అభివృద్ధి చేసిన దాఖలాలు లేవన్నారు. నన్ను బలోపేతం చేస్తే మరింతగా పని చేస్తానని, అధికారం ఉన్నా లేకపోయినా ఆఖరి శ్వాస వరకు ఇక్కడి ప్రజల కోసం పనిచేస్తానన్నారు.

కులాల మధ్య చిచ్చు పెడతామంటే చూస్తూ ఊరుకోను...

పిఠాపురంలో ఏ చిన్న సంఘటన జరిగినా దానిని వైరల్ చేస్తున్నారని, చెట్టు మీద ఆకు ఊగినా, పక్షి ఈక రాలినా ఏదో జరిగిపోయిందని ప్రచారం చేస్తున్నారని, పులివెందులలో సొంత బాబాయ్‌ని చంపినా అది వార్త కాదని, పిఠాపురంలో స్కూల్ పిల్లలు కొట్టుకున్నా అది పెద్ద వార్త అవుతుందన్నారు. గత ప్రభుత్వానికి తెలిసింది ఒక్కటే... బూతులు తిట్టడం, కేసులు పెట్టడం, ప్రజలకు మనశ్శాంతి లేకుండా చేయడం. ఇప్పుడు అదే పద్ధతిని అవలంబిస్తున్నారు. పిఠాపురం వచ్చి గొడవలు చేద్దాం... కులాలు, మతాల మధ్య చిచ్చు పెడదాం అనుకుంటే ఇక్కడే కూర్చొని ఏరివేస్తానని హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అపార అనుభవం రాష్ట్రానికి చాలా అవసరమని, ఆయనకు నాకు మధ్య ఎలాంటి అరమరికలు, విభేదాలు లేవని, పొత్తులను బలహీనపరిచేలా కూటమి నాయకులు మాట్లాడొద్దన్నారు.

**అభివృద్ధికి కేరాఫ్‌గా పిఠాపురాన్ని మారుస్తాం.**

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సహకారంతో... ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో... పిఠాపురం నియోజకవర్గ వ్యాప్తంగా రూ. 211 కోట్ల 72 లక్షల రూపాయల అంచనా వ్యయంతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడం రెట్టింపు ఆనందాన్నిచ్చిందన్నారు. నియోజకవర్గంలో, మండలంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను వివరించారు. పిఠాపురం ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు నియోజకవర్గాన్ని అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా మార్చేందుకు నిరంతరం కృషి చేస్తున్నానని, మొదటి ఏడాది కాలంలోనే నియోజకవర్గంలో రూ. 308 కోట్ల అభివృద్ధి పనులు, ఇప్పుడు మరో రూ. 211 కోట్లతో చేపట్టబోతునట్లు తెలిపారు.

**దేశంలోనే మోడల్ నియోజకవర్గంగా పిఠాపురం...**

పిఠాపురాన్ని దేశంలోనే మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దే క్రమంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేస్తున్నామని, వచ్చే మూడున్నరేళ్ల ఈ అభివృద్ధి కార్యక్రమాలు మరింత విస్తృతంగా చేపడతామన్నారు. పిఠాపురంలో రోడ్డుసౌకర్యంలేని గ్రామం ఉండకూడదని, ఏరోడ్డుపై కూడా గుంతలు కనబడకూడదని, ముంపు అన్నమాట వినబడకూడదని,అదేనాలక్ష్యమన్నారు. ఇండియాలోనే అత్యున్నతమైన యుద్ధకళల అకాడమీని పిఠాపురంలో ఏర్పాటు చేస్తామని, యువతమానసికంగా,శారీరకంగా దృఢంగా ఉండాలని, మంగళగిరి పార్టీ కార్యాలయం అడ్మినిస్ట్రేషన్ హెడ్ క్వార్టర్ అయితే... ఐడియాలజికల్ హెడ్ క్వార్టర్ మాత్రం పిఠాపురమే అన్నారు. ప్రతి ఏడాది పిఠాపురం నియోజకవర్గంలోనే జనసేన పార్టీ ఆవిర్భావ వేడుకలు చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో... కాకినాడ జిల్లా ఇన్చార్జి మంత్రి, మున్సిపల్ శాఖ మంత్రి పి.నారాయణ, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, రాష్ట్ర పర్యటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్, ప్రభుత్వ విప్ పి.హరిప్రసాద్, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, ఎమ్మెల్యే పంతం నానాజీ, డీసీసీబీ ఛైర్మన్ తుమ్మల రామస్వామి, రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ ఛైర్మన్ తోట సుధీర్, జిల్లా ఇన్చార్జి కలెక్టర్ అపూర్వ భరత్, ఎస్పీ బిందు మాధవ్, మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

## భూమికే 'రాజముద్ర'.. రైతుకే సర్వహక్కు!

మొదటిపేజి తరువాయి

వివరాలను ఎక్కడో అమెరికాలో దాచాల్సిన అవసరం ఏముంది? కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే ఆ చట్టాన్ని రద్దు చేస్తూ సంతకం చేశాం. ఇప్పుడు మీ ఆస్తిపై పూర్తి పెత్తనం మీకే ఉంటుంది" అని ఆయన స్పష్టం చేశారు. క్యూఆర్ కోడ్ కలిగిన ఈ కొత్త పుస్తకాల ద్వారా స్కాన్ చేయగానే భూమి వివరాలు డిజిటల్ రూపంలో కనిపిస్తాయని, దీనివల్ల రికార్డుల తారుమారుకు అవకాశం ఉండదని వివరించారు.

ముఖ్యమంత్రి చేసిన కీలక ప్రకటనలు..

- గ్రామసభలే వేదిక: పాసుపుస్తకాల పంపిణీ తహసీల్దార్ ఆఫీసుల్లో కాదు.. ప్రజల సమక్షంలో గ్రామసభల్లోనే జరగాలి.
- అధికారుల బాధ్యత: రీ-సర్వేలో తప్పులు దొర్లితే అధికారులపై కఠిన చర్యలు తప్పవు. ఈకేవైసీ తర్వాతే పక్కాగా రికార్డులు ఇస్తాం.
- నిషేధిత జాబితా (22ఏ) క్లియరెన్స్: బలవంతంగా నిషేధిత జాబితాలో పెట్టిన భూములను తొలగిస్తాం.
- ఫీజుల మాఫీ: సబ్ డివిజన్ ఫీజును రద్దు చేసి, రైతుపై నయాపైసా భారం పడకుండా సేవలు అందిస్తాం.

సంస్కృతికి పెద్దపీట : 'ప్రభల తీర్థం' రాష్ట్ర పండుగ

భూ రికార్డుల ప్రక్షాళనతో పాటు మన సంస్కృతిని కాపాడుకుంటామని సీఎం అన్నారు. కోనసీమలో అత్యంత వైభవంగా జరిగే జగ్గన్నపేట ప్రభల తీర్థాన్ని రాష్ట్ర పండుగగా గుర్తిస్తున్నట్లు ప్రకటించారు. ప్రకృతిని, దైవాన్ని ఆరాధించే మన సంప్రదాయాలు భావి తరాలకు అందాలని ఆయన ఆకాంక్షించారు.

"రైతుకు భూమి అంటే కేవలం మట్టి కాదు.. అది ఒక జీవనాధారం, గౌరవం. మీ రికార్డులు ట్యాంపరింగ్ చేసే సాహసం ఎవరూ చేయలేరు. ఇది వివాదాలు సృష్టించే ప్రభుత్వం కాదు.. పరిష్కరించే ప్రభుత్వం." - సీఎం చంద్రబాబు నాయుడు

# పట్టాదారు పాసుబుక్కులు పంపిణీ చేసిన ముఖ్యమంత్రి





**మండపేట, మేజర్ న్యూస్ :** మండపేట మండలం రాయవరం గ్రామంలో శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతులకు పట్టాదారు పాసుబుక్కులు పంపిణీ చేశారు. హెలికాప్టర్ పై మధ్యాహ్నం గం.12 10 లకు రాయవరం చేరుకుని, అక్కడ నుండి సమీపంలోని కంటిపూడి సాయిబాబు అనే రైతు పొలం వద్దకు వెళ్లి ఆ రైతుకు రాజముద్రతో కూడిన నూతన పట్టాదారు పాసుబుక్కు అందజేశారు. రెవెన్యూ సమస్యలు ఏమైనా ఉన్నాయా అని రైతును అడిగి తెలుసుకున్నారు. భూమిలో ఏమి పండిస్తారు, ఎన్ని బస్తాలు పండుతాయి, వ్యవసాయం గురించి పంట వివరాలను, లాభ నష్టములను అడిగి తెలుసుకున్నారు. సమస్యలు వస్తే అధికారులు ఎలా స్పందిస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు. చాలా సమయం రైతుతో ముచ్చటించారు. మా ప్రభుత్వం రైతుకు అండగా నిలుస్తుందని, రైతుకు భరోసా కల్పించేందుకు, రైతుకు భద్రత కల్పించేందుకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుబుక్కులు ముద్రించి రైతుకు అందించడం జరుగుతుందని రైతుకు భరోసా కల్పించారు. అనంతరం విలేజ్ రెవిన్యూ ఆఫీసర్, విలేజ్ సర్వేలను సర్వే విధానం, రిసర్వే టెక్నాలజీ తదితర అంశాల వివరాలను గురించి అడిగి తెలుసుకున్నారు. నూతన పట్టాదారు పాసు పుస్తకంలో ముద్రించిన క్యూఆర్ కోడ్ ద్వారా రైతుల వివరాలు, భూమి విస్తీర్ణం వివరములు, భూమి లొకేషన్ తదితర వివరాలను తెలుసుకున్నారు. రైతులకు పాసుబుక్కులు పంపిణీ చేసేటప్పుడు అందులోకి సంబంధించిన వివరాలన్నింటినీ రైతులకు తెలియపరచి వారికి అవగాహన కల్పించాలని అన్నారు.

# 'భూపతిపాలెం' జలాశయంలో పర్యాటకం!





**– బోట్లు ఏర్పాటుపై ఐటీడీఏ పిఓ సమావేశం**

**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** పోలవరం (రంపచోడవరం) జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో పర్యాటకం అభివృద్ధి చేసేందుకు అధికారులుచర్యలు తీసుకుంటున్నారు. అందులో భాగంగా రంపచోడవరం సమీపంలోని భూపతిపాలెం ప్రాజెక్టు జలాశయం పరిధిలో టూరిజం అభివృద్ధికి చర్యలు చేపట్టడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.స్మరణ్‌రాజ్ పేర్కొన్నారు. ఈమేరకు స్థానిక ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్ ఆధ్వర్యంలో జిల్లా టూరిజం అధికారులు, తాసిల్దారు, ఎంపీడీవో, డిప్యూటీ ఎంపీడీవో, వాటర్ స్పోర్ట్స్ సింగిల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మేనేజర్‌తో శుక్రవారం సాయంత్రం సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజ్ మాట్లాడుతూ రంపచోడవరం మండలం భూపతిపాలెం ప్రాజెక్టులో టూరిజం బోట్లు వాటర్ స్పోర్ట్స్ సింగిల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా సుమారు 10 బోట్లు ఏర్పాటు చేయుటకు సంబంధిత అధికారులతో ప్రాజెక్ట్ అధికారి చర్చించడం జరిగింది. భూపతిపాలెం ప్రాజెక్టు జలాశయంలో టూరిజం బోట్లు ఫస్ట్ ఫేజ్, సెకండ్ ఫేజ్, 3 ఫేజ్ లో ఎన్ని పర్యాటక బోట్లు ఏర్పాటు చేస్తున్నది ఆయన ఆరా తీశారు. భూపతిపాలెం ప్రాజెక్ట్ జలాశయంలో ఏర్పాటు చేసే టూరిజం బోట్లులో ఏమి సేఫ్టీ మెథడ్స్ తీసుకుంటున్నది సంబంధిత అధికారులను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఒక్కొక్క బోట్‌లో పర్యటించే టూరిస్టులకు ఎంత ఇన్సూరెన్స్ చేయుచున్నది ఆయన ఆరా తీశారు. వాటర్ స్పోర్ట్స్ సింగిల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా భూపతి పాలెం ప్రాజెక్టులో ఏర్పాటు చేసే టూరిజం బోట్లలో ఈ ప్రాంత యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. భూపతిపాలెం ప్రాజెక్టు జలాశయం పరిధిలోని గ్రామ పంచాయితీ తీర్మానం తప్పని సరిగా తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా ఎల్‌ఎంసి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఫిషరీస్ డెవలప్మెంట్ అధికారి టూరిజం బోట్లు ఏర్పాటు చేయుటకు ఎటువంటి అభ్యంతరం లేదని నో అబ్జెక్షన్ సర్టిఫిట్ ఇవ్వాలని, లేకపోతే ఆయా సమస్యలపై అభ్యంతరాలు తెలపాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో రంపచోడవరం తాసిల్దార్ పి.బాలాజీ, జిల్లా టూరిజం అధికారి జి. దాసు, వాటర్ స్పోర్ట్స్ సింగిల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మేనేజర్ అశోక్, హెచ్‌ఆర్ ఫణికుమార్, ఎంపీడీవో ప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవోలు ఎర్రం శెట్టి రాజు, గిరిబాబు, ఎస్ఓ టి.మార్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం పేదలకు పంచాల్సిన భూములను కార్పోరేట్లకు 99 పైసలకే దారాదాత్వం

**– సిపిఐ రాష్ట్ర కార్యదర్శి డేగ ప్రభాకర్**




**అమలాపురం, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పేదలకు పంచాల్సిన భూములను కార్పోరేట్లకు 99 పైసలకే దారాదాత్వం చేసి లబ్ధి పొందుతుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు డేగ ప్రభాకర్ ఆరోపించారు. శుక్రవారం అమలాపురం ప్రెస్ క్లబ్‌లో జరిగిన వందేళ్ళ సిపిఐ ముగింపు ఉత్సవాల సభకు జిల్లా సిపిఐ కార్యదర్శి దేవ రాజేంద్రప్రసాద్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా హాజరైన డేగా ప్రభాకర్ ఉద్వేగంగా మాట్లాడారు. రాష్ట్రంలో లక్షలాదిమంది నిరుపేదలు ఇళ్ల స్థలాలు లేక అల్లాడిపోతూ స్థలాల కోసం పోరాటం చేస్తుంటే భూమి లేదని బుకాయిస్తున్న చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం కార్పొరేట్లకు 99పైసలకి వందల ఎకరాలు కట్టబెడుతున్నారని ప్రభాకర్ విమర్శించారు. రాష్ట్రంలో తెలుగుదేశం వైసీపీకి మూడో ప్రత్యామ్నాయంగా కమ్యూనిస్టు పార్టీ ఎదగాలని డేగా ప్రభాకర్ పిలుపు నిచ్చారు. ఈనెల 18న 5 లక్షల మందితో ఖమ్మంలో సిపిఐ వందల ముగింపు సభ ఘనంగా నిర్వహిస్తున్నామని ఈ సభకు గ్రామ గ్రామాల నుండి కార్యకర్తలు తరలివచ్చి మహాసభను విజయవంతం చేయాలని ప్రభాకర్ పిలుపునిచ్చారు. 1925లో ఉత్తరప్రదేశ్‌లో ఏర్పడిన కమ్యూనిస్టు పార్టీ అంచెలచెలుగా కార్మిక వర్గంలో దూసుకుపోయిందని అన్నారు. స్వాతంత్ర పోరాటంలో కాంగ్రెస్ తర్వాత ప్రముఖ పాత్ర పోషించింది కమ్యూనిస్టు పార్టీ అన్నారు. 500కు పైగా సంస్థానాల్లో స్వాతంత్ర పోరాటం అనంతరం భారతదేశంలో విలీనం అవ్వడానికి కమ్యూనిస్టు పార్టీ కారణం అన్నారు. తెలంగాణ రైతాంగ పోరాటం దేశ పోరాట చరిత్రలో ప్రధాన పాత్ర పోషించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కే.సత్తిబాబు, ఆంధ్ర ఆటోవాలా జిల్లా అధ్యక్షుడు వాసంశెట్టి సత్తిరాజు, పెద్దిరెడ్డి రాము, ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షుడు గూడాల వెంకటరమణ, చెల్లుబోయిన తాతారావు, శీలం వెంకటేష్, కొప్పుల బాబి, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశ మొట్టమొదటి ముస్లిం మహిళ ఉపాధ్యాయురాలు ఫాతిమా షేక్ జయంతి వేడుకలు



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** భారత దేశ మొట్టమొదటి ముస్లిం మహిళా ఉపాధ్యాయురాలు ఫాతిమా షేక్ జయంతి వేడుకలు జగ్గంపేట మసీద్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వక్ఫ్ బోర్డ్స్ మాజీ చైర్మన్ ఎస్ఏ గఫూర్ హాజరై ఫాతిమా షేక్ చిత్రపటానికి పూలమాలవేసి అంజలి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే మొట్టమొదటి ముస్లిం మహిళా ఉపాధ్యాయురాలుగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టి మహిళలు విద్యార్థికి కృషి చేశారని ఆమెను ఆదర్శంగా తీసుకుని పలువురు మహిళలు ఉన్నత చదువులు చదువుకుని టీచర్లుగా ఉద్యోగాలు పొందారని ఆమె సేవలను కొని ఆడారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంటు షేక్ ఆరిఫ్, షేక్ సలీమ్, ఖాజా. ఇబ్రహీం. మహబూబ్ జానీ. దాదా. బాబు, మస్జిద్ గురువు, పాల్గొన్నారు.

## విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహణ



**అడ్డతీగల, మేజర్‌న్యూస్ :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అడ్డతీగలలో సంక్రాంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు ముగ్గుల పోటీలు, ఆటల పోటీలు, డ్రాయింగ్ పోటీలు నిర్వహించి వారికి బహుమతి ప్రధానం చేశారు. పి శ్రీనివాసరావు మండల విద్యాశాఖ అధికారి 2 మాట్లాడుతూ సంక్రాంతి, మూడు రోజులు పండుగ ఒక్కోరోజు ఒక్కో ప్రత్యేకత కలిగిన పండుగ రైతులకు పాడిపంటలు ఇంటికి వచ్చి ఇంటిల్లపాటి సంతోషంగా ఉండే రోజు కావున సంక్రాంతి, రైతుల పండుగ విద్యార్థులు తప్పనిసరిగా మన సాంప్రదాయాలు కట్టు బోట్టు ఆచార్య వ్యవహారాలు పాటించాలని, బాగా చదివి మంచి పేరు తెచ్చుకోవాలని విద్యార్థులకు తెలియజేశారు . ఇటువంటి చక్కని కార్యక్రమాలను ఈ పాఠశాలలో నిర్వహించిన ందుకు ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు రమేష్, శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యా యులు బి.వెంకటలక్ష్మి, పి.మంగరాజు, రత్నం, సత్య రెడ్డి, ఆశీర్వాదం, నాగమణి పాల్గొన్నారు.

## ఏలేశ్వరం గురుకుల కళాశాలలో సంక్రాంతి సంబరాలు



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గురు కుల కళాశాలలో సంక్రాంతి సంబరాలను శుక్రవారం ఘనంగా నిర్వహిం చారు. ఈ వేడుకలలో పట్టణ టిడిపి నాయకులు బొదిరెడ్డి గోపి, మూది నారాయణ స్వామి తదితరులు హాజరయ్యారు. సాంప్రదాయ సంక్రాంతిలో భాగంగా విద్యార్థులు భోగి మంటలు వేసి ప్రారంభించారు. చిన్నారులచే సాంస్కృతిక ప్రదర్శనలు, సోధమ్మ, కొమ్మదాసు, హరిదాసు,గోదాదేవి,ల విద్యార్థుల వేషధారణలు పలువురను ఆకర్షించాయి. పలు రకాల వంటకాలు, బొమ్మలకొలువు అందర్నీ ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో కళాశాలప్రిన్సిపాల్ శారద, కౌన్సిలర్‌లు ఎండగుడి నాగబాబు, పెంద్ర శ్రీను,కోణాల వెంకట రమణ, ఆసుపత్రి అభివృద్ధి కమిటి సభ్యులు, వాగు రాజేష్, జొన్నాడ వీరబాబు, మామిడి లలిత, కరోతు గాంధీ, తదితరులు పాల్గొన్నారు.

## కోడిపందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు

**– సిఐ టి.గణేష్**



**ధవళేశ్వరం, మేజర్ న్యూస్ :** తూర్పు గోదావరి జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ ఆదేశాలతో రాజమహేంద్రవరం రూరల్ మండలంలో కోడిపం దాలు, పేకాట గుండాట వంటి అసాంఘిక కార్యక్రమాలు నియంత్ర ణలో భాగంగా రెవెన్యూ కార్యాలయంలో విఆర్‌ఓలతో ఏంఆర్‌ఓ శ్రీని వాస్ మరియు సి ఐ గణేష్ సమన్వయ సమావేశం నిర్వహించారు. రాబోయే సంక్రాంతి పండుగ నిమిత్తం అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ముఖ్యంగా కోడిపందాలు పేకాట, గుండాటలు నిర్వహిం చరాదని, కోడిపందాలు జరిగే స్థలాలు గుర్తించి,యజ మానులు నోటీసులు అందించాలని చెప్పారు. ఇంతకు ముందు కోడిపందాలు, పేకాట కేసులలో ఉన్న వ్యక్తులను బైండోవర్ చేయాలని, ఫ్లెక్సీలు ఏర్పాటు చెయ్యాలని, చెప్పారు. కత్తులు కట్టే వారిని గుర్తించి బైండోవర్ చేయాలని చెప్పారు. పోలీసు నిబంధనలు ఉల్లంఘించి ఎవరైనా ఇటువంటి అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే వన్యప్రాణి సంరక్షణ చట్టం కింద కేసులు ఈ చేస్తామని సీఐ టీ గణేష్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎమ్మార్వో శ్రీనివాస్, ధవళేశ్వరం సి ఐ గణేష్, ఎస్ఐ కె.హరిబాబు మరియు రూరల్ పరిధిలో ఉన్నటువంటి ఎ=ూ లు హాజరయ్యారు.

సూర్య
www.suryaa.com
మీరు చందాదారులుగా చేరాలనుకుంటున్నారా..
సకాలంలో పేపరు అందడం లేదా...
సంప్రదించండి సెల్ : 9989800678
అతి తక్కువ ఖర్చుతో పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, ప్రారంభోత్సవం, శ్రద్ధాంజలి, పేరు మార్పు, లీగల్ ప్రకటనలకు, మీ కార్యక్రమాలకు సంబంధించిన వార్తలు ఏవైనా సరే
సంప్రదించండి. సెల్ : 9032209779

# ఆత్రేయపురం సంక్రాంతి ఉత్సవాన్ని విజయవంతం చేయాలి





- కోనసీమ ప్రాంతంలో జాతీయ స్థాయిలో సంక్రాంతి సంబరాలు
- మీడియా సహకారం ప్రశంసనీయం
- ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :** కోనసీమ ప్రాంతంలో జాతీయస్థాయిలో సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటనున్నాయని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. శుక్రవారం ఆత్రేయపురంలాకుల వద్ద ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగరంగ వైభవంగా, శోభాయమానంగా మూడురోజుల పాటు పండుగ వాతావరణంలో సంక్రాంతికి మూడు రోజుల ముందే ఆత్రేయపురం ఉత్సవం పేరిట సంక్రాంతి సంబరాలు ప్రారంభమవుతున్నాయని ఆయన అన్నారు. గత ఏడాది రాష్ట్రస్థాయి డ్రాగన్ పడవల పోటీలు ఎంతో పేరు, గౌరవాన్ని తీసుకువచ్చాయని, అదే స్ఫూర్తిని కొనసాగిస్తూ జాతీయస్థాయిలో పెద్ద ఎత్తున రాష్ట్ర ప్రభుత్వం టూరిజం శాఖ సహకారం, దాతల సహకారం, జిల్లా యంత్రాంగం సహకారంతో అంతకు మించి పదింతల అంచనాతో కార్యక్రమాలు జరగనున్నాయని తెలిపారు. అనేక ప్రాంతాల నుంచి ప్రజలు తరలిరావడానికి ఉవ్విళ్లూరుతున్నారన్నారు. గత ఏడాది మీడియా ఎంతో సహాయసహకారాలు అందించి ఈ ఉత్సవానికి కీర్తిప్రతిష్టలు తెచ్చారో ఈ సంవత్సరం సైతం అంతే సహకారం అందించాలని కోరారు. మీడియాలో ప్రసిద్ధ పత్రికలు, ఛానళ్లలో ఈ కార్యక్రమం గురించి ప్రచారం చేస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. లొల్ల లాకుల ప్రాంతాన్ని టూరిజం హబ్ తీర్చిదిద్దడానికి కృషి జరుగుతుందన్నారు. ఫుడ్ ఫెస్టివల్, డ్వాక్రా ఎగ్జిబిషన్ కమ్ సేల్స్ పిల్లలకు, మహిళలకు వినోదభరిత కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆత్రేయపురం సెంటర్ కేంద్రంగా తాడిపూడి వారధి నుంచి డ్రాగన్ పడవల పోటీలు, ఈత పోటీలు, ముగ్గుల పోటీలు నిర్వహించడానికి ఏర్పాట్లు చురుకుగా పూర్తవుతున్నాయని తెలిపారు. జనవరి 11వ తేదీ ఈతల పోటీలు, ముగ్గుల పోటీలు, 12, 13వ తేదీల్లో డ్రాగన్ పడవల పోటీలు, 13వ తేదీ గాలిపటాల పోటీలు జరగనున్నట్లు తెలిపారు. డ్రాగన్ పడవల పోటీల్లో పాలుపంచుకునేందుకు 25 టీమ్లు ఆంధ్ర, కేరళ ఇతర రాష్ట్రాల నుంచి 250మంది ఆ పోటీల్లో పాలుపంచుకోబోతున్నారని తెలిపారు. ఈత పోటీల్లో పాల్గొనేందుకు 200 మంది జాతీయస్థాయిలో వివిధ రాష్ట్రాల నుంచి నమోదు చేసుకున్నారని తెలిపారు. 300మంది ముగ్గుల పోటీల్లో పాల్గొనేందుకు, 100మంది గాలిపటాల పోటీల్లో పాల్గొనేందుకు నమోదు చేసుకున్నారని తెలిపారు. ఆత్రేయపురం మహాత్మాగాంధీ జూనియర్ కళాశాల ప్రాంగణంలో సినీ ఆర్కెస్ట్రా, నారీ నారీ నడుమ మురారి లాంచింగ్ కార్యక్రమానికి ప్రసిద్ధ సినీనటుడు శర్వానంద్ రానున్నారని తెలిపారు. మూడు రోజుల పాటు ఉదయం 7గంటల నుంచి రాత్రి 10గంటల వరకూ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ప్రాంతాన్ని టూరిజం రంగంలో ముందుకు తీసుకువెళ్లాలని కృషి చేస్తున్నట్లు, వాడపల్లి వేంకటేశ్వరస్వామివారిని కొలవడానికి లక్షలాదిగా తరలివస్తున్నారని టెంపుల్ టూరిజం, ఎకో టూరిజంగా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. గత సంవత్సరం మీడియా మిత్రుల సహకారం మరవలేనిదన్నారు. కోనసీమ అందాలు కేరళను తలపించే విధంగా ఉన్నాయని, పడవల పోటీలు బొబ్బర్లంక లొల్ల లాకుల ప్రధానకాలువలో నిర్వహించవచ్చున్న రీతిలో పర్యాటకులను ఆకర్షించడం జరిగిందన్నారు.

అన్ని రకాల శాఖలు, ప్రభుత్వ యంత్రాంగం ఈ కార్యక్రమంపై దృష్టిసారించినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్, ఆర్డీవో పి శ్రీకర్, టూరిజం అధికారి, మండల అదికారులు పర్యవేక్షస్తున్నారని తెలిపారు. కమిటీ అధ్యక్షుడు కూసం పూడి రామకృష్ణంరాజు, సర్ ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోఫీ అసోసియేషన్ తరపున వెత్సా అనిల్, స్టేట్ అసోసియేషన్, స్పోర్ట్స్ అసోసియేషన్ వారు కృషిని ప్రశంసించారు. ఈ కార్యక్రమం గురించి ముఖ్యమంత్రి చంద్రబా బుకు తెలియజేయడం జరిగిందని, ఆయన విజయవంతం చేయాలని అన్నట్లు తెలిపారు. అందరూ వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయా లని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి.కే.ఎస్.ఎస్.వెంకట్ రామన్, ఇన్చార్జి తాసిల్దార్ రామచంద్ర మూర్తి, ఎస్ఐ ఎస్.రాము, కూటమి నాయకులు ముల్లపూడి భాస్కరరావు, పిఎస్ రాజు, జజ్జవరపు హరిబాబు, నాగిరెడ్డి సత్యనారాయణ, కూసంపూడి రమేష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# బ్లో అవుట్ ప్రాంతాన్ని సందర్శించిన గిడుగు రుద్రరాజు



**అమలాపురం, మేజర్ న్యూస్ :** అంబేద్కర్ కోనసీమ జిల్లా మలికిపురం మండలం ఇరుసుమండ గ్రామంలో బ్లో అవుట్ ప్రాంతాన్ని పిసిసి మాజీ అధ్యక్షులు, సిడబ్ల్యుసి మెంబర్ గిడుగు రుద్రరాజు సందర్శించారు. గిడుగు మాట్లాడుతూ కోనసీమలో ఇలాంటి సంఘటనలు ఓఎన్‌జిసి అధికారుల నిర్లక్ష్యం వల్ల చాలా జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. కోనసీమ ప్రాంతం నుండి లక్షలాది క్యూసెక్కులు పైప్ లైన్ ద్వారా గుజరాత్‌కు తరలిస్తున్నరని ఆయన అన్నారు. ఓఎన్‌జిసి వారి భారీ వాహనాల వల్ల రోడ్లన్నీ పూర్తిగా పాడయినాయని వెంటనే రోడ్లన్నీ త్వరితగతిన వేయాలని కాంగ్రెస్ పార్టీ తరపున ఆయన డిమాండ్ చేశారు. నష్టపోయిన రైతులు అందరికీ కూడా నష్టపరిహారం వెంటనే అందజేసి బాధితులను అందరిని ఆదుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన వెంట అంబేద్కర్ కోనసీమ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కొత్తూరు శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి

- 'శ్రీ అగస్త్య'లో ఘనంగా సంక్రాంతి సంబరాలు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** సంస్కృతీ సంప్రదాయాలకు సంక్రాంతి పండుగ ప్రతీకగా నిలుస్తుందని శ్రీ అగస్త్య ఎడ్యుకేషనల్ సొసైటీ డైరెక్టర్ డి.పల్లవి పేర్కొన్నారు. స్థానిక శాంతినగర్‌లోని శ్రీ అగస్త్య స్కూల్ వశిష్ట క్యాంపస్‌లో శుక్రవారం నిర్వహించిన సంక్రాంతి సంబరాలకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరై భోగి మంటను వెలిగించి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీ అగస్త్య ఎడ్యుకేషనల్ సొసైటీ డైరెక్టర్ డి.పల్లవి విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు మన సంస్కృతీ సంప్రదాయాలను గౌరవిస్తూ తెలుగుదనం ఉట్టిపడేలా సంక్రాంతి పండుగను జరుపుకోవాలన్నారు. పాఠశాలలో పల్లె సంస్కృతి ఉట్టిపడేలా ఎండుగడ్డితో గుడిసెలు వేయడంతో పాటు విద్యార్థినీ విద్యార్థులు సాంప్రదాయ వస్త్రాలు ధరించి సంబరాల్లో పాల్గొన్నారు. పాఠశాల ఆవరణలో రంగవల్లులు వేయడంతో పాటు సాంప్రదాయ నృత్యాలు, భోగి మంటలు వేశారు. ఈ కార్యక్రమంలో క్యాంపస్ ప్రిన్సిపాల్ లక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ స్వాతి, బోధన మరియు బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వన దుర్గమ్మ అమ్మవారి ఆలయంలో శుక్రవారం చండీ హూమం



**అన్నవరం, మేజర్ న్యూస్ :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన, శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం ఆధ్వర్యంలో క్షత్ర పాలకురాలిగా విరాజిల్లుతున్న, శ్రీ వనదుర్గ అమ్మవారి ఆలయంలో, శుక్రవారం సందర్భంగా ఘనంగా చండీ హూమం నిర్వహించారు. ముందుగా ఆలయ అర్చకులు శ్రీ వనదుర్గ అమ్మవారిని వివిధ రకముల పుష్పములతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు ,వ్రత పురోహితులు, అమ్మవారికి, శ్రీ సూక్తం, పురుష సూక్తం, మూల మంత్రములు, నవగ్రహ అర్చన నిర్వహించి, 11 గంటలకు పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం హూమం నిర్వహించిన భక్తులకు, వేద పండితులు వేద ఆశీర్వచనం గావించగా, ఆలయ అర్చకులు, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు, ఆలయ ప్రధాన అర్చకులు, ఆలయ అర్చకులు, వ్రత పురోహితులు, దేవస్థానం అధికారులు, భక్తులు, గ్రామస్తులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గోవిందగిరిపై అందుబాటులో తిరుమల లడ్డూలు





**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** రంపచోడవరం మండలం ఐ.పోలవరం గోవిందగిరిపై శనివారం తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం అందుబాటులో ఉంటుందని ఆలయ అధికారులు శుక్రవారం తెలియజేసారు. ఆలయానికి 1,000 లడ్డూలు చేరినట్టు తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో రంపచోడవరం మండలం ఐ.పోలవరం గ్రామ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆలయం (గోవిందగిరి)కు తిరుమల నుంచి స్వామి వారి లడ్డు ప్రసాదం చేరినట్లు టెంపుల్ ఇన్స్పెక్టర్ ఈ.రూప్ సాయి తెలిపారు. ప్రతీ నెల రెండో శనివారం తిరుమల నుంచి పంపించే సంప్రదాయం ప్రకారం ఈసారి మొత్తం 1000 లడ్డూ ప్రసాదం ఆలయానికి సురక్షతంగా చేరిందని ఆయన తెలియజేశారు. ఈ లడ్డూలను భక్తులకు నియమ నిబంధనలు ప్రకారం శనివారం ఉదయం నుండి పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవా లని ఆలయ అధికారులు కోరారు. ఈ సందర్భంగా టిటిడి రంపచోడవరం అర్చకులు పార్థు స్వామి మాట్లాడుతూ ఆలయానికి వచ్చిన భక్తులు స్వామి వారి ఆశీస్సులు పొందుతూ ప్రత్యేక పూజల్లో పాల్గొనాలని కోరారు. భవిష్యత్తులోను ప్రతీ నెల రెండో శనివారం లడ్డు ప్రసాదం పంపిణీ కొనసాగుతుందని టెంపుల్ ఇన్స్పెక్టర్ రూప్ సాయి తెలిపారు. తిరుమలలో స్వామివారికి నివేదించిన మహాప్ర సాదం గోవిందగిరి ఆలయానికి రావడం పట్ల స్థానికలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## భాస్కర విద్యానికేతన్‌లో ముందస్తు సంక్రాంతి పండుగ వేడుకలు



**చింతూరు, మేజర్ న్యూస్ :** చింతూరు మండల కేంద్రంలోని భాస్కర విద్యాని కేతన్ హై స్కూల్లో శుక్రవారం ముందస్తు సంక్రాంతి వేడుకలను చైర్మన్ వీ.రంగయ్య డైరెక్టర్ వేణు గోపాలరావు ఘనంగా ప్రారంభించారు. ప్రధానోపాధ్యాయులు రాంబాబు విద్యార్థుల తల్లులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. వివిధ ఆటల పోటీలు, పాటల పోటీలు నిర్వహించారు. బాలవిద్యార్థుల తలలపై భోగి పళ్ళు పోశారు. భోగి మంటలు కూడా వేశారు. సంక్రాంతి బసవన్న సాంప్రదాయ రీతిలో ఆట నిర్వహించి, బసవన్నకు పళ్ళు ఆహారంగా అందించారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమ తులు అందజేశారు. కార్యక్రమంలో ఎసిఓ త్రివీణతో పాటు, విద్యార్థుల తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు, పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ రైడర్స్ ఆఫ్ రోటరీ సభ్యులకు అపూర్వ స్వాగతం




**కాకినాడ, మేజర్ న్యూస్ :** పదవ ఇంటర్నేషనల్ బైక్ రైడర్స్ అండ్ కార్ ఎక్స్పెండిషన్ బృందానికి కాకినాడ నగరంలో ఉన్న రోటరీ క్లబ్బులకు చెందిన సభ్యులందరూ ఘన స్వాగతం పలికారు. అందరికీ పూలమాలలు వేసి తిలకం దిద్దారు. ఈ కార్యక్రమాన్ని రోటరీ డిస్ట్రిక్ట్ 3181 (మైసూర్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు ఈ బృందానికి రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి ఫ్లాగ్ ఆఫ్ చేసి లాంచనంగా ప్రారంభించారు. ఈ బృందం వైజాగ్, విజయవాడ, హైదరాబాద్, కర్నూల్, హొస్పేట, షిమోగా, మంగళూరు, కుశాల్ నగర్ మీదుగా మైసూర్ చేరుకుంటుంది. ఈ సమావేశంలో గౌరవ అతిథిగా రోటరీ క్లబ్ మైసూర్ వెస్ట్ అడ్వైజర్ శ్రీకాంత్ పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ కళ్యాణ్ చక్రవర్తి ప్రసంగించారు. వివిధ దేశాలకు చెందిన 21 మంది అంతర్జాతీయ రొటేరియన్స్ ఈబైక్ రైడర్స్ మరియు కార్ యాత్రలో పాల్గొన్నారు.

రోటరీ సెంట్రల్ క్లబ్ ఆధ్వర్యంలో నగరంలో ఉన్న అన్ని రోటరీ క్లబ్బులు సంయుక్త (జాయింట్) సమావేశం స్థానిక ఎన్.ఎఫ్.సి.ఎల్. రోడ్‌లో ఉన్న రోటరీ సెంట్రల్ ట్రస్ట్ బిల్డింగ్ సమావేశ మందిరంలో రోటరీ సెంట్రల్ క్లబ్ అధ్యక్షులు సి.వి.ఉమ అధ్యక్షతన జరిగింది. రోటరీ కాకినాడ క్లబ్, రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్, రోటరీ గ్రీన్ సిటీ క్లబ్, రోటరీ ఎలైట్ క్లబ్, రోటరీ స్మార్ట్ సిటీ క్లబ్, రోటరీ సన్ రైజ్ క్లబ్ లకు చెందిన కార్యవర్గము మరియు సభ్యుల బృందము అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

టీమ్ లీడర్ వినాయక ప్రభు (మైసూర్) మాట్లాడుతూ ఈనెల 21వ తేదీ వరకు రైడర్స్ ఆఫ్ రోటరీ యాత్ర దక్షణ భారత దేశంలో మూడు రాష్ట్రాలందు నిర్వహిస్తున్నామని చెప్పారు. సుమారు 2300 కిలోమీటర్లు ప్రయాణం కొనసాగుతుందని, 75 రోటరీ క్లబ్బులను సందర్శించుకుంటూ గమ్య స్థానమైన మైసూర్ చేరుకోవడం జరుగుతుందన్నారు. భారతదేశంలో ఉన్న వివిధ ప్రాంతాలను రైడర్స్ ఆఫ్ రోటరీ యాత్ర పేరుతో గత తొమ్మిది సంవత్సరాలుగా వినూత్న కార్యక్రమాన్ని క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామని వినాయక ప్రభువు వివరించారు.

ముఖ్యఅతిథి రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ ఈ యాత్ర ద్వారా భారతదేశం యొక్క సంస్కృతి సంప్రదాయాలతో పాటు వారసత్వ సంపద ను విదేశీ రోటరీ సభ్యులకు పరిచయం చేయాలన్నదే తమ లక్ష్యం అన్నారు. కాకినాడలో ఉన్న ఏడు రోటరీ క్లబ్బులు సంయుక్తంగా ఈ బృందానికి అపూర్వ స్వాగతం పలికారని చెప్పారు. రోటరీ డిస్ట్రిక్ట్ 3020 రోటరీ ఫ్లాగ్ ను ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ ఎస్వీఎస్ రావు చేతుల మీదుగా విదేశీ రోటరీ సభ్యుల బృందానికి అందజేయగా వారు కూడా వారి వారి దేశాలకు చెందిన రోటరీ ఫ్లాగ్ లను కృతజ్ఞతాపూర్వకంగా అందజేశారు. రోటరీ సెంట్రల్ క్లబ్ పూర్వాధ్యక్షులు వాకచర్ల సూర్యం విదేశీ రోటరీ సభ్యుల బృందానికి ప్రత్యేక శాలువాతో సత్కరించారు.

రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ గోపీనాథ్ ,కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్ సానలు మాట్లాడుతూ రోటరీ జాయింట్ మీటింగు ఉండడంవల్ల రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ సమావేశం ముందుగా రోటరీ సెంట్రల్ క్లబ్ తో కలిసి నిర్వహించామని అన్నారు. వివిధ దేశాలకు చెందిన బైక్ రైడర్స్ మరియు కార్ రైడర్స్ కాకినాడ నుండి నగరానికి చేరుకోవడం గొప్ప విషయంగా ప్రస్తావిస్తూ అంతర్జాతీయ స్నేహ సౌభ్రాతృత్వాలకు మంచి వేదిక అవుతుందన్నారు కార్యక్రమంలో ప్రముఖ ఫిజియోథెరపిస్టు డాక్టర్ పవన్, ఫాస్ట్ డ్రిస్టిక్ట్ గవర్నర్ డాక్టర్ ఎస్.వి.ఎస్. రావు, డాక్టర్ పూషా, వీరభద్ర రెడ్డి, అసిస్టెంట్ గవర్నర్లు అప్పసాని కృష్ణకుమారి, సురభి శారద, రోటరీ క్లబ్ కాకినాడ అధ్యక్షులు తడాల సత్యనారాయణ (బుజ్జి), కార్యదర్శి జి.వి.వి.సత్యనారాయణ, మాజేటి పవన్, రోటరీ బ్లడ్ బ్యాంక్ కార్యదర్శి నల్లమిల్లి మాచారెడ్డి, చోడిశెట్టి పద్దరాజు, ఉమా మహేశ్వరరావు, బదిరెడ్డి వెంకన్న, పరశురామ్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.

# సంసిద్‌లో అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు






**అమలాపురం, మేజర్ న్యూస్ :** అనాతవరం సంసిద్ స్కూల్‌లో ముందు గానే సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖాధికారి ధర్మాడ గౌరీశంకర్ పాల్గొని విద్యార్థులు తయారు చేసిన ప్రభలు, బొమ్మల కొలువు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలని ఆయన తిలికించారు. అలాగే సాంస్కృతీ సంప్రాదాయలు ఉట్టిపడేలా విద్యార్థులు నూతన వస్త్రాల ధరించి రంగు రంగుల రంగవళ్ళులతోపాటుగా భోగిమంటలు వేసి భోగిపళ్ళు పోశారు. ఈ సందర్భంగా ఎంఇఓ గౌరీ శంకర్ మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి మన సంస్కృతీ సంప్రదాయాలను తెలుసుకోవాలని, జగన్నతోట ప్రభల తీర్థాన్ని రాష్ట్ర పండుగగా ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు. ఈ సందర్భంగా కైట్, నృత్య కళాపోటీలలో విజయం సాధించిన విద్యార్థులకు, విద్యార్థుల పేరెంట్స్‌కు రంగవళ్ళుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుతలను ఆయన అందజేశారు.

ఈ కార్యక్రమంలో క్లస్టర్ మేనేజర్ సురేష్ మెట్ల, వైస్ ప్రిన్సిపాల్ ప్రీతి, సంసింద్ స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉజ్వల, దీపం -2 పథకాలతో మహిళల జీవితాల్లో వెలుగు



**రావులపాలెం, మేజర్ న్యూస్ :** ఉజ్వల, దీపం-2 పథకాలతో మహిళల జీవితాల్లో కూటమి ప్రభుత్వం వెలుగు నింపుతుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. శుక్రవారం రావులపాలెం ఎంఎ ీ డీవో కార్యాలయంలో ఉజ్వల పథకం కింద మహిళలకు ఉచిత గ్యాస్ కనెక్షన్స్ పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఒక్కొక్క రికీ రూ.5వేల విలువైన మొత్తం రూ.10.75 లక్షల విలువైన 215 కనెక్షన్స్ మహిళలకు అందజేసారు. దీపం పథకం కింద ఇప్పటికే కొత్తపేట నియోజకవ ర్గంలో 15,108 సబ్సిడీ సిలిండర్లు కింద రూ.1.33 కోట్లను లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశామన్నారు. దీపం పథకం, ఉజ్వల పథకం రాయితీల కింద కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి కొత్తపేట నియోజకవర్గంలో రూ.5.66 కోట్లను అందించడం జరిగిందన్నారు. సాధారణ సిలిండర్‌కి సైతం రాష్ట్రం రూ.572లు సబ్సిడీ కేంద్రం రూ.310లు సబ్సిడీ కింద అందిస్తున్నాయన్నారు. ఉజ్వల పథకం కింద గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేసిన రాహుల్ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ కృషిని ప్రశంసించారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సూపర్ సిక్స్ పథకాలతో సంక్షమాన్ని అమలు చేస్తున్నామన్నారు. పింఛన్లను రూ.4వేలకు పెంచడం జరిగిందన్నారు. ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ రూ.15వేలను తల్లికి వందనం కింద ఇస్తున్నామన్నారు. మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తున్నామన్నారు. మహిళలకు ఉచిత బస్సు పథకం అమలు చేస్తున్నామన్నారు. అన్నదాత సుఖీభవ కింద రైతుల ఖాతాల్లో ఇప్పటికే రూ.14వేలు జమ చేశామన్నారు. కొత్తపేట నియోజకవర్గంలోనే ముఖ్యమంత్రి సహాయనిధి కింద ఇప్పటికే రూ.6కోట్లను అందజేశా మన్నారు. డ్వాక్రా మహిళలు ఎవరైనా పారిశ్రామిక వేత్తలుగా మారాలనుకుంటే ఎమ్.ఎస్.ఎమ్. ఈ కింద సలహాల కోసం రావులపాలెంలో కార్యాలయం ఏర్పాటు చేశామన్నారు. అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కేతా శ్రీను, గుత్తుల రాంబాబు, జక్కంపూడి బాలాజీ, కొప్పిశెట్టి ప్రసాద్, సాధనల శ్రీను, పెచ్చేటి చిన్నారావు, చిన్నం శ్రీనివాసరెడ్డి, రాచకొండ సతీష్, చింత శ్రీరామరెడ్డి, కోట వెంకటేశ్వరావు, కోట రమణి దుర్గ, కొవ్వూరి అచ్చిరెడ్డి మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంప్రదాయబద్ధంగా టిడ్కోలో సంక్రాంతి వేడుకలు



**అమలాపురం, మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరు సంప్రదాయబద్ధంగా సంక్రాంతి పండుగను నిర్వహించుకోవాలని పుర పాలక కమీషనర్ నిర్మల్ కుమార్ తెలిపారు. బోడసకుర్రు ఏపి టిడ్కో చైర్మన్ అజయ్ కుమార్ కోరిక మేరకు పురపాలక సంఘము ఆధ్వర్యంలో టిడ్కో అపార్ట్మెంట్ వద్ద గురువారం మన ఇళ్ళు మన సంక్రాంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలకు ముగ్గుల పోటీలు, లెమన్ అండ్ స్పూన్, మ్యూజికల్ చైర్స్ మరియు పిల్లలకు రన్నింగ్ రేస్ అనేక ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గా రాణి మాట్లాడుతూ తెలుగు వారి సంస్కృతి సంప్రదాయాలకు ఈ పండుగ అద్దం పడుతుందని పేర్కొన్నారు. ముఖ్యంగా గోదావరి జిల్లాలో సంక్రాంతి సందడి చూసి తీరాల్సిందే అని పేర్కొన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడ్కో ఈఈ గంగరాజు, కమిష నర్ నిర్మల్ కుమార్, డిఈ సత్యనారాయణ, టిపిఓ రాణీ సంయుక్త, సిఎల్‌టిసి డా. డి.లలిత, మెప్మా మంగాదేవి, సీఓలు కృష్ణవేణి, సీత, హుస్సేన్, పవన్ మరియు సిబ్బంది, సచివాలయ సిబ్బంది, టిడ్కో లబ్ధిదారులు పాల్గొన్నారు.

# గొల్లపల్లిని పరామర్శించిన చిర్ల



**రావులపాలెం, మేజర్ న్యూస్ :** హైదరాబాద్‌లోని స్టార్ ఆసుపత్రిలో బైపాస్ సర్జరీ చేయించుకుని చికిత్స పొందుతున్న రాజోలు నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు ను డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కొనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి శు క్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా వైద్యులను సంప్రదించి గొల్లపల్లి సూర్యారావు ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరగా కోలుకొని మళ్లీ ప్రజాసేవలోకి రావాలని ఆకాంక్షంచారు. ఆయనతోపాటుగా జవ్వాది రవి, చీకరమిల్లి చిన్న, తోట రాజేష్‌లు పరామర్శించారు.

# పాఠశాలల్లో రామాయణంపై పరీక్షలు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక రమణయ్యపేట, ఈశ్వ ర్ నగర్‌లో వున్న మోహ న్ కాన్వెంట్‌లో 6, 7, 8 తరగ తులకు రామా యణ గ్రం థంపై పరీ క్షలు విద్యావికాస్ సేవా సమితి ఆంధ్రప్రదేశ్ కాకినాడ జిల్లా ఆద్వర్యంలో జరిగాయని జిల్లా కన్వీనర్ రాజమహంతి రవిశంకర్ పట్నాయక్ అన్నారు. పరీక్షలో విజేతలకు బహుమతులు, పాల్గొన్నవారందరికి సర్టిఫికెట్స్ అందజేశామన్నారు. సుమారు 60 మంది విద్యార్థులు పరీక్షలలో పాల్గొని ఉత్తీర్ణత సాధించారు. ప్రథమ స్థానంలో 8వ తరగతి చదువుతున్న కొర్ల పవిత్ర, ద్వితీయ స్థానంలో వి.గీతా మాధురి మరియు ఏం.ధాత్విశ్రీ, తృతీయ స్థానంలో బుర్ర రమ్యలు నిలిచారు. విజేతలకు బహుమతులు మరియు పాల్గొన్న వారికి ప్రశంసాపత్రాలు అందజేశారు. వ్యక్తిత్వ వికాసానికి, నైతిక సమాజ నిర్మాణానికి బాల్యం నుండే రామాయణం చదివి ఆదర్శవం తంగా నడుచుకోవాలని పట్నాయక్ అన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ వి.రాంబాబు మాట్లాడుతూ రామాయణంలో పాత్రలు సమాజానికి ఆదర్శం అన్నారు. విద్యా సంస్థల అధినేత మోహన్ విజేతలకు అభినందించారు.కార్యక్రమంలో విద్యావికాస సమితి మండల కన్వీనర్ జీ.ఉదయ భానోజీ రావు, వి.హెచ్.పీ భానుగుడి ప్రఖండ అధ్యక్షులు రెడ్నమ్ రాజా, పాఠశాల ఉపాధ్యాయులు ఎస్.సంగీత, టి.వెంకటలక్ష్మి, రమ్య తదితరులు పాల్గొన్నారు.

# కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు

**- ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి శుభం నొక్వాల్**



**చింతూరు, మేజర్ న్యూస్ :** రాబోయే సంక్రాంతి (పొంగల్) పండుగల సందర్భంగా, పోలవరం జిల్లా, చింతూరు డివిజన్ పరిధిలో కోడి పందాలు నిర్వహించడం, ఏర్పాటు చేయడం, అనుమతించడం లేదా పాల్గొనడం పూర్తిగా నిషేధించబడిందని ఐటిడిఏ, చింతూరు ప్రాజెక్ట్ అధికారి శుభం నొక్వాల్ తెలియచేశారు. జంతు క్రూరత్వ నిరోధక చట్టం, 1960 ప్రకారం కోడి పందాలు జంతువులపై క్రూరత్వం, అక్రమ బెట్టింగ్ మరియు ప్రజా శాంతి భంగానికి దారితీసే చర్యలుగా గుర్తించబడ్డాయని, అందువల్ల ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబోవని స్పష్టం చేశారు. ఈ నిషేధాన్ని కఠినంగా అమలు చేయడానికి రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్, గిరిజన సంక్షమం మరియు అటవీ శాఖలు సమన్వయంతో ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కోడి పందాలు జరగే అవకాశమున్న గ్రామాలు, ఖాళీ ప్రదేశాలు, ప్రైవేట్ భూములను ముందుగానే గుర్తించి పర్యవేక్షణ, పేట్రోలింగ్, తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. గ్రామ స్థాయిలో గ్రామ పంచాయతీల ద్వారా, ప్రజా ప్రకటనలు, సమావేశాల ద్వారా కోడి పందాలు నిషేధించబడిన విషయాన్ని ప్రజలకు విస్తృతంగా తెలియజేయాలని సూచించారు. నిషేధాన్ని ఉల్లంఘించిన వారిపై కఠిన మరియు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కోడి పందాలకు సంబంధించి ఏ విధమైన వ్రాతపూర్వక లేదా మౌఖిక అనుమతులు ఇవ్వరాదని, ప్రభుత్వ మరియు ప్రైవేట్ భూములను ఉపయోగించరాదని రెవెన్యూ మరియు పంచాయతీరాజ్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. సంబంధిత గ్రామ కార్యదర్శులు మరియు ఫీల్డ్ స్థాయి అధికారులు తమ పరిధిలో నిరంతర పర్యవేక్షణ చేపట్టి, ఎలాంటి ప్రయత్నాలు జరిగినా వెంటనే నివేదించాల్సిందిగా ఆదేశించారు. ఈ ఆదేశాల అమలును పోలీసు శాఖ ప్రత్యక్షంగా పర్యవేక్షస్తారని, ఉల్లంఘనలు గుర్తించిన చోట తక్షణమే చర్యలు తీసుకుంటారని తెలిపారు. అన్ని శాఖల అధికారులు ఈ ఆదేశాలను ఖచ్చితంగా అమలు చేయాలని, కోడి పందాలు ఎక్కడైనా జరిగిన చర్యలు తీవ్రంగా పరిగణించబడతాయని ప్రాజెక్ట్ అధికారి స్పష్టం చేశారు.

## మునిసిపాలిటీని సెలక్షన్ గ్రేడ్ మున్సిపాలిటీగా మార్చిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు



**అమలాపురం, మేజర్ న్యూస్ :** మున్సిపాలిటీని ఫస్ట్ గ్రేడ్ నుండి సెలక్షన్ గ్రేడ్ మునిసిపాలిటీగా అప్‌గ్రేడ్ చేయడంలో అమలాపురం ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావు చేసి కృషి అమోఘం అని అమలాపురం జనసేన నాయకులు అన్నారు. స్థానిక శుభ గృహ ఫంక్షన్ హాల్‌లో వెంకటేశ్వరస్వామి దేవస్థానం చైర్మన్ కంచిపల్లి అబ్బులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే చేసిన ప్రయత్నంపై నేతలు వివరించారు. ఈ క్రెడిట్ మొత్తం ఎమ్మెల్యేకే దక్కుతుందని జనసేన నాయకులు నల్లా శ్రీధర్ అన్నారు. కాకినాడ, రాజమండ్రి కార్పొరేషన్ స్థాయికి వెళ్లాలన్న ఎమ్మెల్యే ఆనందరావు ఊహకు తొలి అడుగు పడిందని హస్త కళల డైరెక్టర్ ఆర్.డి.ఎస్. ప్రసాద్ అన్నారు. జనసేన నాయకులు కల్వకొలను తాతాజీ, సూదా వెంకటేష్, చిన్నా మహాదశ నాగేశ్వరరావు, పిండి రాజా, మోటూరి కిరణ్, గంగాబత్తుల కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీ కమిషన్ చైర్మన్‌కు కేబినెట్ ర్యాంక్



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఎస్టీ కమిషన్ చైర్మన్ పదవీ దక్కడం గిరిజనులందరికీ దక్కిన గౌరవంగా భావిస్తున్నామని సోళ్ళ బొజ్జి రెడ్డి పేర్కొన్నారు. ఎస్టీ కమిషన్ చైర్మన్‌కు కేబినెట్ ర్యాంక్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ప్రకటించింది. సోళ్ళ బొజ్జి రెడ్డికు కేబినెట్ ర్యాంక్ ఇవ్వడంతోపాటు ఎస్కార్ట్ సౌకర్యం, కేబినెట్ మంత్రికి వర్తించే అలవెన్సులు కల్పిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు (జివో) జారీ చేయడం జరిగింది. ఈ ప్రకటన పై రాష్ట్రవ్యాప్తంగా గిరిజన ప్రజలు, గిరిజన సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. ఇది కేవలం వ్యక్తిగత గౌరవం మాత్రమే కాకుండా, గిరిజన సమాజానికి దక్కిన గౌరవంగా వారు అభిప్రాయపడ్డారు. గిరిజనుల హక్కుల పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్‌కు ఈ స్థాయి గుర్తింపు లభించడం గిరిజనుల ఆత్మగౌరవాన్ని పెంచిందని సంఘాల నాయకులు పేర్కొన్నారు. అదేవిధంగా నూతనంగా ఏర్పడిన పోలవరం జిల్లాలో తొలిసారి కేబినెట్ ర్యాంక్ మంజూరు చేయడం, ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే గిరిజనులకు దక్కిన చారిత్రక గౌరవంగా వారు పేర్కొన్నారు. ఈ నిర్ణయం ద్వారా గిరిజనుల సమస్యలు మరింత ప్రభావవంతంగా ప్రభుత్వ దృష్టికి తీస్కుళ్లే అవకాశం ఏర్పడిందని, ఇది గిరిజన సంక్షమానికి కొత్త దిశానిర్దేశం చేస్తుందని గిరిజన సంఘాలు ఆశాభావం వ్యక్తం చేశాయి.

# అన్నదాత కళ్లలో ఆనందం నింపేది సంక్రాంతి

**- ఆచార, సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిదీ...**
**- శ్రీ ఆదిత్య స్కూల్ కరెస్పాండెంట్ కడియాల వెంకట్, ప్రిన్సిపల్ రాజ్యలక్ష్మ.**



**ఎటపాక, మేజర్ న్యూస్ :** సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబిచేలా జరుపుకునే పండుగ సంక్రాంతి అని, అన్నదాత కష్టాన్ని దేవుడు దీవించి ఇచిన ఫలితమే సంక్రాంతి వెలుగులని శ్రీ ఆదిత్య స్కూల్ కరెస్పాండెంట్ కడియాల వెంకట్ ప్రిన్సిపల్ రాజ్యలక్ష్మ పేర్కొన్నారు. పోలవరం జిల్లా ఎటపాక మండలం తోటపల్లి శ్రీ ఆదిత్య స్కూల్ ఆవరణంలో శుక్రవారం నిర్వహించిన ముందస్తు సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. ఈ కార్యక్రమంలో అతిధులుగా సుజాత, చంద్రిక, చైతన్య ప్రసాద్ హాజరయ్యారు. ఇందులో భాగంగా పాఠశాల ఆవరణంలో పల్లెటూరి వాతావరణం ఉట్టిపడేలా సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబిచేలా అన్నీ రకాల ఏర్పాట్లు చేశారు. హరిదాసుల వేషధారణలో విద్యార్థులు అందరిని అలరించారు. ఇసుర్రాయి, రోలు, రోకలి, ఎడ్ల బండి, పెరుగు చిలికే కవ్వం ఇతరత్ర అన్ని కళ్ళకు కట్టేలా ఏర్పాటు చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యార్థులు, ఉపాధ్యాయులు సంప్రదాయ వస్త్రాధారణతో ఘనంగా భోగిమంటలు వేసి సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. తొలుత విద్యార్థులకు రంగవల్లుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో విద్యార్థులు వైవిధ్యంగా ముగ్గులు వేసి సంక్రాంతి పండుగ విశిష్ఠత తెలిసేలా వివరించారు. ఈ సందర్భంగా వెంకట్ మాట్లాడుతూ... నేటి సమాజంలో ఆచార సంప్రదాయాలపై అవగాహన కొరవడుతోందని, అందుకే విద్యార్థులకు ఈ పండుగలపై మరింత ఆసక్తి పెరిగేలా ప్రత్యేక కార్యక్రమాలు పాఠశాలలో నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఇంచార్జి మల్లికా, శ్రీనివాసరావు, సంధ్య ప్రసన్న, జ్యోత్స్న, అప్పాజీ, నాగేశ్వరరావు, వరలక్ష్మ నాగేంద్రమ్మ, నమ్రత, రమాదేవి,శివాని, శ్రీనివాస్, వాసవి ఇమాన్షి, జయంతి, వాసవి, శివదేవి, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రమశిక్షణ కలిగి విద్యనభ్యసించాలి



**రావులపాలెం, మేజర్ న్యూస్ :** ప్రతీ విద్యార్థి క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఎస్ఎంసి చైర్మన్ జాలాది సహదేవుడు అన్నారు. శుక్రవారం మండల పరిధి పొడగట్లపల్లి ఓరియంటల్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శేషకుమార్ అధ్యక్షతన నిర్వహించిన పుస్తకాలు పంపిణీ కార్యక్రమంలో హైస్కూలు చైర్మన్ జాలాది సహదేవుడు, ఉప్పలపాటి జానకియమ్మ అన్నదానసత్రం చైర్మన్ గోపిశెట్టి సత్తిపండు, పెద్దలు అల్లూరి పెదక్రృష్ణంరాజు, ఎంపిటిసి సఖినాల నాగజ్యోతి గణపతి,యాళ్ల మునేశ్వరరావు పాల్గొన్నారు. ఈసందర్భంగా రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఆకుల రామక్రృష్ణ సమకూర్చిన నోట్ పుస్తకాలు, పెన్నులు,హైస్కూలు, ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అందచేసారు. అనంతరం పలువురు మాట్లాడుతూ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలనే ఉద్దేశ్యంతో దాత వీటిని సమకూర్చారని ఆయన కోరుకొనే విధంగా అందరూ విద్యనభ్యశించాలన్నారు. ఈ కార్యక్రమంలో మీసాల శ్రీనివాస్, నక్కా శ్రీనివాస్, సాధనాల రాజాబాబు మాజీ సర్పంచ్‌లు మారే బుద్ధుడు, కుడుపూడి వెంకటేశ్వర్లు, కుంచనపల్లి దొరబాబు, బొక్కా చిరంజీవి, ఠానేలంక తమ్మయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళల చైతన్యంతోనే సమాజ పురోగతి

**- తూరంగిలో ఘనంగా పి.ఎన్.ఎస్ ముగ్గుల పోటీలు**
**- విజేతలకు బహుమతులు అందజేసిన రాష్ట్ర కార్యదర్శి మంగ**




**కాకినాడ రూరల్, మేజర్‌న్యూస్ :** మహిళలు చైతన్యవంతులై నప్పుడే సమాజం అభివృద్ధి పథంలో పయనిస్తుందని ప్రగతి నారీ సంఘం (పి.ఎన్.ఎస్.) రాష్ట్ర కార్యదర్శి వి.మంగ అన్నారు. సంక్రాంతి పండు గను పురస్కరించుకుని పి.ఎన్.ఎస్. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు, కాకినాడ రూరల్ తూరంగి పంచాయతీ పరిధిలోని బుల్లబ్బాయి రెడ్డి కాలనీలో శుక్రవారం ముగ్గుల పోటీలు ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి.

**సంస్కృతి - సంప్రదాయాల కలయిక**

ఈ నెల 9, 10, 11 తేదీల్లో నిర్వహించ తలపెట్టిన ఈ పోటీల మొదటి రోజున మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు.

రంగురంగుల ముగ్గులతో కాలనీ ప్రాంగణమంతా శోభాయమానంగా మారింది. ఈ సందర్భంగా పి.ఎన్.ఎస్ జిల్లా కార్యదర్శి వరలక్ష్మ న్యాయనిర్ణేతగా వ్యవహరించి విజేతలను ఎంపిక చేయగా, రాష్ట్ర కార్యదర్శి వి. మంగ వారికి బహుమతులు అందజేశారు.

**చైతన్యం వైపు అడుగులు**

ఈ సందర్భంగా మంగ మాట్లాడుతూ ఈ క్రింది కీలక అంశాలను ఉద్ఘాటించారు:

సాంప్రదాయం:సంక్రాంతిపండుగ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక అని,వాటినిభావితరాలకు అందించాల్సిన బాధ్యత మహిళలపై ఉందన్నారు.

సమైక్యత: పండుగలు కేవలం వేడుకలకే పరిమితం కాకుండా, అందరిలో సమైక్యతా భావాన్ని నింపాలని ఆకాంక్షంచారు.

హక్కులు& ఆరోగ్యం: మహిళలు తమ హక్కుల పట్ల అవగాహన కలిగి ఉండాలని, కుటుంబ బాధ్యతలతో పాటు సొంత ఆరోగ్యం పట్ల కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో పి.ఎన్.ఎస్. ప్రతినిధులు మరియు కాలనీ వాసులు నూకరత్నం, సౌజన్య, వరలక్ష్మ, రాణి, శ్రీలక్ష్మ, భాను, రూపశ్రీ,మల్లేశ్వరి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ‘లక్ష్య’లో వైభవోపేతంగా సంక్రాంతి సంబరాలు





కాకినాడ, మేజర్ న్యూస్ : లక్ష్య ఇంటర్నేషనల్ పాఠశాల నందు శుక్రవారం నాడు సంక్రాంతి వేడుకలు అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సురభి అపూర్వ భరత్, ఆదిత్య విద్యాసంస్థల అధినేత డా. నల్లమిల్లి శేషారెడ్డి, లక్ష్య ఇంటర్నేషనల్ పాఠశాల డైరెక్టర్ డా. ఎన్.సుగుణా రెడ్డి మరియు పాఠశాల ప్రిన్సిపల్ వందన బోహ్రా భోగి మంటతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన సురభి అపూర్వ భరత్ మాట్లాడుతూ పండుగల ప్రాముఖ్యత వ్యక్తి మనసుపై చాలా ప్రభావం చూపుతాయి. కారణం అందులో నియమాలు మనిషికి మేలు చేసేవిగా ఉంటాయని పెద్దలు అంటారు. ముఖ్యంగా ప్రాత:కాలంలో అంటే సూర్యోదయమునకు ముందే నిద్రలేవడం, తలస్నానం చేయడం, అందరి క్షేమం కోరుతూ దైవాన్ని పూజించడం, పిండివంటలు తయారు చేయడం, బంధువులను ఆహ్వానించడం గుడికి వెళ్ళి దైవదర్శనం చేయడం మొదలైనవి ఉంటాయి. ఇవి ఒక మనిషికి కొత్త ఉత్సాహం తెచ్చేవిగాను, శరీరానికి బలాన్ని అందించేవిగాను ఉంటాయి. కొత్త బట్టలు కట్టుకోవడం మనసుకు సంతోషం. బంధు మిత్రులతో కలిసి పిండివంటలు తిని ఆరగించడం శరీరమునకు, మనసుకు కూడా ఆరోగ్యం అని ఆమె తెలిపారు.లక్ష్య ఇంటర్నేషనల్ పాఠశాల డైరెక్టర్ డా.సుగుణారెడ్డి మాట్లాడుతూ జీవన పరమార్థం సాధించుకోవడంలో పండుగలు ప్రాముఖ్యత ఉంటుందని, విద్యార్థినీ విద్యార్థులు చిన్న వయసు నుండే మన ఆచారాలను తెలుసుకోవాలని, సంక్రాంతి పండుగ నెల రోజుల ముందు నుండే హరిదాసుల కీర్తనలతో ప్రారంభమవుతుందని, స్త్రీలందరూ తమ వాకిళ్లను చక్కటి రంగవల్లులతో నింపి, గొబ్బెమ్మలను పెట్టి ఎంతో శ్రద్ధగా గోదాదేవిని పూజిస్తారని మరియు రైతులు తాము పండించిన పంట చేతికి రావడంతో ఎంతో ఆనందంగా ఈ పండుగను జరుపుకుంటారని తమకు సహాయపడిన పశువులను పూజిస్తారని, ప్రజలందరూ ఎంతో ఆనందంగా రకరకాల పిండి వంటలను సిద్ధం చేసుకొని, బంధుమిత్రులతో కలసి చక్కగా జరుపుకుంటారని ఆమె తెలిపారు. భోగి, మకర సంక్రాంతి, కనుమ పండుగల ప్రాముఖ్యతను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. సంక్రాంతి పండుగ వెనుక ఉన్న వ్యవసాయ ప్రాధాన్యత, సంస్కృతి, సంప్రదాయాల గురించి అవగాహన కల్పించారు. పాఠశాల ప్రాంగణాన్ని పూలతో, అరటిచెట్లతో, ముగ్గులతో అలంకరించారు. ఉపాధ్యాయులు చిన్నారులపై భోగిపళ్లు పోసి, ఆయుష్షు, ఆరోగ్యం, విద్యాబుద్ధి కలగాలని ఆశీర్వదించారు.

పాఠశాల ప్రిన్సిపాల్ వందన బోహ్రా మాట్లాడుతూ విద్యార్థులందరికీ మన పండుగలు మరియు సంస్కృతి సాంప్రదాయాలు గుర్చి తెలియాలనే ఉద్దేశ్యంతో ఈ సంక్రాంతి సంబరాలు ఏర్పాటు చేయడం జరిగిందని మరియు పల్లెటూరి పండుగ వాతావరణంతో రకరకాల జానపద కళారూపాలతో ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె తెలిపారు. దీనిలో భాగంగా విద్యార్థినీ విద్యార్థులు ముగ్గుల పోటీలు, గాలిపటాలు మొదలైన కృత్యాలు నిర్వహించారు. విద్యార్థులందరూ చక్కటి సాంప్రదాయ వస్త్రాలను ధరించి పలు రకాల గీతాలు, శ్లోకాలు, గోదాకళ్యాణ నృత్యాలను ప్రదర్శించి అందరినీ ఆనందపరిచారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన బొమ్మల కొలువు, పల్లె వాతావరణాన్ని జ్ఞప్తికి తెచ్చేల ఏర్పాటు చేసిన పర్ణశాల, ఎడ్లబండి, హరిదాసులు, గంగిరెద్దులవారు, కొమ్మదాసరులు, కోడిపందాలు, ప్రత్యేక ఆకర్షణ గా నిలిచాయి.

# ప్రతీ ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి



పెద్దాపురం,మేజర్న్యూస్ : ప్రతీ ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని,ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, పెద్దాపురం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కె.ప్రసాద్, ఎస్సై వి.మౌనికలు పేర్కొన్నారు. శుక్రవారం పెద్దాపురం పట్టణంలోని మెయిన్రోడ్లో ద్విచక్రవాహనదారులకు, వ్యాపారులకు, స్థానిక ప్రజలకు 37వ రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా వారు తెలుపుతూ వాహనాలు నడిపేటపుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ చేపట్టారు. ప్రతీ ఒక్కరూ కుటుంబ భవిష్యత్ను పరిగణనలోకి తీసుకుని రోడ్డు భద్రత చర్యలు తీసుకోవాలని, డ్రంక్ & డ్రైవ్ చేయవద్దని, డ్రైవింగ్ లైసెన్స్ విధిగా ఉండాలని, పరిమితికి లోబడి ప్రయాణించాలని, సీట్ బెల్ట్ ధరించాలని, సెల్ఫోన్లో మాట్లాడుతూ వాహనం నడపరాదని వాహనదారులకు పలు సూచనలు చేశారు. మైనర్లు వాహనాలు నడవకూడదని, పేరెంట్లు మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని వారు తెలిపారు.

# సమస్యల పరిష్కారం కోసమే ప్రజా దర్బార్

**– రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి**



**చింతూరు, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజా దర్బార్ను నిర్వహిస్తున్నట్లు రంపచోడవరం ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవి అన్నారు. శుక్రవారం చింతూరు ఎంపీడీవో కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని ఆమె నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రవ్యాప్తంగా ప్రజా సమస్యలు పరిష్కారం చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని, అందులో భాగంగానే నియోజకవర్గంలోని ప్రతి మండలంలో ప్రతి శుక్రవారం ఎమ్మెల్యే ప్రజాదర్బార్ నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారని, దానికోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజాదర్బారు ఏర్పాటు చేసినట్లు ఆమె ప్రకటించారు. ప్రజా దర్బార్ కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యే శిరీష దేవికి చింతూరు ఎంపీడీవో శ్రీనివాస్ దొర, తాసిల్దారు హుస్సేన్ ఎంపీటీసీ వేగి నాగేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు జమాల్ ఖాన్ ఆమెకు ఘన స్వాగతం పలికారు. ప్రజా దర్బార్లో ఎమ్మెల్యేకు మొత్తం 50 వినతి పత్రాలు రాగా అందులో నూటికి 90% పోలవరం సమస్యలతో కూడిన దరఖాస్తులే వచ్చాయని వాటిని తక్షణం అధికారులు పరిశీలించి పరిష్కరించాలని ఈ సందర్భంగా ఆమె అధికారులను కోరారు, పోలవరం నిర్వాసితులకు నష్టపరిహారాన్ని అందించడంలో తెలుగుదేశం పార్టీ కీలకంగా వ్యవహరిస్తుందని పోలవరం ప్రాజెక్టు కోసం సర్వం త్యాగం చేసిన ఏ ఒక్క నిర్వాసితుడికి అన్యాయం జరగకుండా నూటికి నూరు శాతం కూటమి ప్రభుత్వం న్యాయం చేస్తుందని ఈ సందర్భంగా ఆమె అందరికీ భరోసా కల్పించారు.

## కిట్స్లో సంక్రాంతి సంబరాలలో పాల్గొన్న జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు నిమ్మకాయల రంగనాగ్, ఛైర్మన్ శ్రీనివాసరావు





పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : పెద్దాపురం మండలం, దివిలి కిట్స్ (కిట్స్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ ఇంజనీరింగ్ కళాశాల) లో కళాశాల ఛైర్మన్ బేతినీడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు శుక్రవారం అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాకినాడ జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు నిమ్మకాయల రంగనాగ్ పాల్గొని మాట్లాడుతూ యువత అన్ని రంగాలలో ప్రతిభ కనబరచాలని తెలిపారు. కళాశాల ఛైర్మన్ బేతినీడి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇటువంటి సంబరాలు విద్యార్థుల జీవితాలలో ఆనందం నింపాలని, విద్యార్థులకు, విద్యార్థుల తల్లితండ్రులకు కళాశాల సిబ్బందికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. కళాశాల డైరెక్టర్ బేతినీడి సృజన్ మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్లో విద్యలో మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డా.బి.గిరిధర్, బి.ఫార్మసి ప్రిన్సిపల్ పి.సింధు విద్యార్థులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరిసర గ్రామాల సర్పంచ్లు, ఎంపిటిసిలు, కూటమి నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు. దీనిలో భాగంగా కాకినాడ జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు నిమ్మకాయల రంగనాగ్ పలు పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం

**– స్టేట్ రెడ్ క్రాస్ ఛైర్మన్ వైడి.రామారావు**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాలల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటుచేసి రక్త దానం చేసినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీ జీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు. ఆదిత్య డిగ్రీ కళాశాలలకు చెందిన 60 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, అధ్యాపకులు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంక్కు రక్తదానం చేశారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్టేట్ రెడ్ క్రాస్ చైర్మన్ వై డి రామారావు రిబ్బన్ కత్తిరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వైడి.రామారావు మాట్లాడుతూ రక్తదానం చేయడానికి ముందుకు వచ్చిన విద్యార్థులను అభినందించారు. ఒక వ్యక్తి రక్తదానం వలన నలుగురి ప్రాణాలు కాపాడవచ్చు అని, అన్నిటికంటే గొప్ప దానం రక్తదానమని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన యువ స్త్రీ పురుషుల నుండి 65 సం.ల వయో వృద్ధుల వరకు వైద్య పరిక్షల అనంతరం రక్త దానానికి అర్హులు అని అన్నారు. అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు మాట్లాడుతూ ఆదిత్య డిగ్రీ కళాశాలలో చదువుతోపాటు సమాజ సేవకు ప్రాధాన్యత ఇస్తామని, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఎప్పటికప్పుడు రక్తదానం చేస్తూ ఉంటారని అన్నారు. రక్తదానం చేస్తున్న విద్యార్థులను అభినందించారు. బ్లడ్ బ్యాంకులలో రక్త నిల్వలు తగ్గుతున్న ప్రతిసారి రక్తదాన శిబిరాలు నిర్వహిస్తూ రక్తదానం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఆదిత్య డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దుర్గరాజు, డాక్టర్ అద్దాల సత్యనారాయణ, ప్రిన్సిపాల్స్ కె కరుణ, డి.బ్యూలా, మహమ్మద్ షాహిద్దీన్, సి.సత్యనారాయణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు టి తేజేశ్వరరావు, డి.అశ్విని, సురేఖ, నవ్య, ఎం శ్రీనివాసరావు అధ్యాపకులు, బ్లడ్ బ్యాంక్ టెక్నీషియన్స్ మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# రైతులకు భద్రత, భరోసా కల్పించడమే ప్రభుత్వ ధ్యేయం






- రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు
- రైతులు అండగా రాష్ట్ర ప్రభుత్వం
- గ్రామసభల ద్వారా రైతు సమస్యలకు పరిష్కారం
- రాజముద్రతో కూడిన పాసుబుక్కుల పంపిణీ
- అందరికీ అన్నం పెట్టేది రైతన్న
- మీ భూమి మీ హక్కు మా బాధ్యత

**మండపేట, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తుందని, రైతులకు భద్రత, భరోసా కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని, ఇది రైతు ప్రభుత్వమని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. శుక్రవారం మండపేట మండలం, రాయవరం గ్రామంలో రైతులకు ముఖ్యమంత్రి పట్టాదారు పంపిణీ కార్యక్రమం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ భూమి ఉన్న ప్రతి రైతుకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాసు బుక్కు పంపిణీ చేయడం జరుగుతుందని, మీ తల్లిదండ్రుల నుంచి, మీ పూర్వీకుల నుండి, మీ కష్టార్జితం గాను సంపాదించుకున్న భూములకు సరైన పాసుబుక్కు ఉంటేనే రైతు సంతోషంగా ఉంటాడని, కరోనా విపత్కర పరిస్థితులలో కూడా పనిచేసే అందరికీ అన్నం పెట్టిన రైతేనని అన్నారు. గత ప్రభుత్వ విధానాల వల్ల రైతులు అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నారని, పట్టాదారు పాసుబుక్కులపైన, సర్వే రాళ్లపైన అప్పటి ముఖ్యమంత్రి ఫోటోలు వేసుకోవడం చాలా దారుణమని, విచిత్రమైన ఆలోచన అని అన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తెచ్చి మన భూములను ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోనికి పెట్టే ప్రయత్నాలు జరిగాయని, మేము ఇచ్చిన మాట ప్రకారం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశామని అన్నారు. ఎన్డీఏ కూటమి అధికారంలోకి రాకుంటే మన భూములు గోవిందా గోవిందా అయిపోయాయని అన్నారు. దేశంలోనే నాకంటే సీనియర్ నాయకులు ఎవరూ లేరని, గత ప్రభుత్వ నాయకులు నన్ను ఎంతగానో ఇబ్బంది పెట్టారని అన్నారు. మీ ఆస్తులకు మీ భద్రత ఉండాలని ఉద్దేశంతో రైతులకు నూతన పాసుబుక్కులు ఇస్తామని హామీ ఇవ్వడం జరిగిందని, ఇచ్చిన హామీలో భాగంగా ఈ రోజున రైతులకు పాసుబుక్కు అందించడం జరుగుతుందని, కొంతమంది ఆస్తులను అన్యాక్రాంతం చేసి 22 ఏలో పెట్టారని, వాటిని కూడా మేము రిలీజ్ చేయడం జరిగిందని అన్నారు. భూమి అన్నది రైతుకు ఆధారం, భవిష్యత్తు నమకం, భరోసా అని అన్నారు. మునుసుబు, కర్ణాలను రద్దుచేసి రైతులకు మేలు చేశామని, రైతులకు ఏ సమస్య ఉన్న శాశ్వత పరిష్కారం చూపిస్తామని, రెవెన్యూ శాఖ వారు తప్పులు చేస్తే సహించేది లేదని అన్నారు. మాకు వస్తున్న సమస్యల పిటిషన్ లో 80 శాతం రెవెన్యూ సమస్యలేనని, మిగిలినవి పోలీస్ సమస్యలని అన్నారు. గత ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి బొమ్మతో 660 కోట్లు వెచ్చించి పాసుబుక్కులు ముద్రిస్తే, 22 కోట్లతో ఖర్చుతో సర్వే రాళ్లపై పేర్లు వేయించారని, ఆ ప్రజాధనం వృధాగా పోయిందని అన్నారు. ప్రతి నెల రెండవ తేదీ నుండి తొమ్మిదో తేదీ వరకు పాసు పుస్తకాల పంపిణీ జరుగుతుందని, గ్రామసభ నిర్వహించి గ్రామ సభలో రైతులకు పాసుబుక్కు ఇవ్వాలని, పాసుబుక్కులను వివరాలు చదివి వినిపించి ఏ లోపాలు లేకుంటే రైతు నుండి ఈకేవైసీ తీసుకుని పాసుబుక్కు అందించడం జరుగుతుందని, ఏమైనా లోపాలుంటే సరిచేసి తప్పులు లేకుండా నూతన పాస్ బుక్కు ఇవ్వడం జరుగుతుందని ప్రతి రైతుకు పాసుబుక్ ఇచ్చే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని అన్నారు. రాష్ట్రంలో మొత్తం 1.18 లక్షల పట్టాదారు పాస్ బుక్కులు ముద్రించడం జరిగిందని అన్నారు. ఈ రాయవరంలో 2033 పాసుబుక్కులలో 1873 బుక్కులు తప్పులు లేకుండా ఉన్నాయని వాటిలో 900 మంది రైతులకు ఇప్పటికే పాస్ బుక్కులు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఒక రూపాయి కూడా అవినీతి లేకుండా మీ భూమి మీ హక్కు అమలు చేయడం జరుగుతుందని అన్నారు. రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ గత ప్రభుత్వం రెవిన్యూ వ్యవస్థను భ్రష్ట పట్టించిందని, రైతులు, ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ఇప్పుడు మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతులకు మేలు చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు, ఎంపీ గంటి హరీష్ మధుర్, స్పెషల్ చీఫ్ సెక్రటరీ సాయి ప్రసాద్ ఇతర నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

# 'మై భారత్' జిల్లా స్థాయి ఆటల పోటీలలో 'ఆదిత్య' విద్యార్థినుల విజయం





కాకినాడ, మేజర్ న్యూస్ : స్థానిక జిల్లా స్పోర్ట్స్ గ్రౌండ్ కాకినాడ జిల్లాలో భారత ప్రభుత్వం యువజన వ్యవహారాల మరియు క్రీడ మంత్రిత్వ శాఖ మైభారత్ ఆధ్వర్యంలో జరిగిన జిల్లాస్థాయి ఆటల పోటీలలో ఆదిత్య మహిళ డిగ్రీ & పి.జి కళాశాల విద్యార్ధినీలు వివిధ క్రీడా విభాగాలలో విజయం సాధించారు అని కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ తెలియజేసారు. ఈ సందర్భంగా ఆదిత్య పి.జి. మరియు డిగ్రీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డా. బి.ఇ.వి.ఎల్. నాయుడు మాట్లాడుతూ విద్యార్ధినీలు చదువులలోనే కాకుండా ఆటలపోటీలలో కూడా ఘనవిజయం సాధించారు. విద్యార్ధునీలలో యువతలోనూ క్రీడా స్ఫూర్తిని పెంపొందించాలని ముఖ్య ఉద్దేశం. విద్యార్థినీలు ప్లేస్‌మెంట్స్‌లోను ఇటు క్రీడా పోటీలలోను ఆదిత్య విద్యార్థినీలు ముందంజగా ఉంటారు అని అన్నారు.

గెలిపొందిన విద్యార్థినులను అభినందించారు. కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ మాట్లాడుతూ మహిళలు ఏ రంగంలోనైనా విజయం సాధిస్తారని చాలా దృఢంగా ఉంటారని, ఆరోగ్యకరమైన పోటీతత్వాన్ని పెంపొందించుకునేలా వారికి శిక్షణ ఇవ్వాలని, ఈ విజయం కళాశాలలోని మిగతా విద్యార్థినిలకు ఆదర్శప్రాయంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ వి.సతీష్ కుమార్, మాణికిరెడ్డి హెల్త్ కేర్ ఫౌండర్ మాణికిరెడ్డి సత్యనారాయణ, ఆదికవి నన్నయ్య యూనివర్శిటి అసిస్టెంట్ డైరెక్టర్ ఫిజికల్ ఎడ్యుకేషన్ డి.ఆర్.బి. రామ్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు అలాగే గెలిచిన విద్యార్థినులను అభినందించారు.

ఈ సందర్భంగా జిల్లా యువజన అధికారి తిర్రి గోపి మాట్లాడుతూ విద్యార్థులలోను యువతలోను క్రీడా స్ఫూర్తిని పెంపొందించాలని ముఖ్య ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తునట్లు ఆయన తెలిపారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి.నాగ శ్రీకాంత్ మాట్లాడుతూ క్రీడా స్ఫూర్తితో ఆడి తమ కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని, ఆటను ప్రతిష్టాత్మకంగా తీసుకుని, క్రీడాలలో పాల్గొని ఆదిత్య మహిళా డిగ్రీ & పి.జి కళాశాల విద్యార్దినులు విజయం సాధించడం గర్వించదగ్గ విషయం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అథ్లెటిక్స్ కోచ్ నంది పాపారావు, ఫిజికల్ డైరెక్టర్ యన్.సత్యవతి, మరియు తిర్రి గోపి అధ్యాక్షత వహించి పోటీలను నిర్వహించడం జరిగింది. అలాగే యమ్.ప్రకాశ్, ఇతర అధ్యాపక బృందం, ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు, మై భారత్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# చైతన్య స్కూల్‌లో సంక్రాతి సంబరాలు



**రావులపాలెం, మేజర్ న్యూస్ :** సంస్కృతి సంప్రదాయాలను ప్రతిభంభించేలా రావులపాలెం శ్రీ చైతన్య స్కూల్‌లో సంక్రాతి సంబరాలు స్కూల్ ఆవరణలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, వారి ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జగదీష్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుండే భారతదేశ సంస్కృతి సంప్రదాయాలను అలవార్చుకోవాలని, తల్లిదండ్రులు పట్ల విధేయులుగా వారు పండుగ సందర్భాల్లో సాంస్కృతిక అలవాట్లును చూసి నేర్చుకోవాలని, మొదటి గురువు తల్లిదండ్రులని, సంక్రాతి పండుగ విశేషాలను వివరించారు. అనంతరం బోగి మంట వేసి కార్యక్రమం ముగించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కామనగరువు సర్పంచ్ దంపతులపై దాడి అమానుషం

- దోషులను కఠినంగా శిక్షంచాలి
- వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్



**అమలాపురం, మేజర్ న్యూస్ :** కామనగరువు గ్రామ సర్పంచ్ నక్కా అరుణ కుమారి మరియు ఆమె భర్త చంద్రశేఖర్‌పై జరిగిన దాడిని వ్యవసాయ కార్మిక సంఘం (కెవిపిఎస్) తీవ్రంగా ఖండించింది. ఈ ఘటనలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొంది, ప్రస్తుతం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న సర్పంచ్ దంపతులను వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కారెం వెంకటేశ్వరరావు, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కన్వీనర్ శెట్టిబత్తుల తులసిరావు శుక్రవారం పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామసభ నిర్వహిస్తున్న సమయంలో కొంతమంది ఉద్దేశపూర్వకంగా, పథకం ప్రకారమే సర్పంచ్ దంపతులపై భౌతిక దాడికి తెగబడ్డారు. ప్రజా సమస్యలపై చర్చించాల్సిన వేదికను రణరంగంగా మార్చడం అత్యంత దుర్మార్గం. ఒక మహిళా సర్పంచ్ అని కూడా చూడకుండా దాడి చేయడం అమానుషం. ఈ ఘటన వెనుక ఉన్న రాజకీయ కుట్రలను బయటపెట్టాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సర్పంచ్ దంపతులపై దాడికి పాల్పడిన వారిని తక్షణమే గుర్తించి, హత్యాయత్నం సెక్షన్ల కింద కేసులు నమోదు చేయాలని దోషులను కఠినంగా శిక్షంచాలని, బాధితులకు తక్షణమే న్యాయం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు డిమాండ్ చేసారు.

# గోదాదేవి కల్యాణానికి ఏర్పాట్లు



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామివారి సన్నిధానంలో సంక్రాంతి సంబరాలు మరియు శ్రీ గోదా రంగనాథుల కళ్యాణ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు అన్నారు. శుక్రవారం ఆలయ సిబ్బందితో సమావేశం నిర్వహించి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు మరియు అసౌకర్యాలు కలగకుండా ఉండాలని సూచించారు. సంక్రాంతి పండుగ కావడంతో అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున వాటికి తగ్గ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

# జెకె సిటీ ఆధ్వర్యంలో మార్చురీ గది ఏర్పాటు





**– లాంఛనంగా ప్రారంభించిన రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి.**

**– జెకె సిటీ ఆవరణలో అగ్ని ప్రమాద బాధితులకు క్రికెట్ క్రీడాకారులకు లక్ష రూపాయల కిట్లు, మహిళలకు కుట్టు మిషన్లు అందజేత...**

**చింతూరు, మేజర్ న్యూస్ :** చింతూరు మండల కేంద్రంలోని శుక్రవారం జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రత్నపురం హాస్పిటల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మార్చురీ గదిని శుక్రవారం రంపచోడవరం శాసన సభ్యురాలు మిరియాల శిరీష దేవి చేతుల మీదుగా ప్రారంభించారు. రెండు లక్షల 80 వేల రూపాయల వ్యయంతో జమాల్ ఖాన్ తన సొంత నిధులతో హాస్పిటల్ నందు మార్చురీ గది ఏర్పాటు చేసినందుకు మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం నిమ్మలగూడెం లో జమాల్ ఖాన్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన దర్బారులో ఎమ్మెల్యే చేతుల మీదుగా 24 వేల రూపాయల విలువైన కుట్టు మిషన్లను మహిళలకు అందజేశారు. క్రిట్ క్రీడాకారులకు 14 వాలీబాల్ కిట్లను అందజేశారు అగ్ని ప్రమాదానికి గురైన నాలుగు కుటుంబాల వారికి లక్ష రూపాయల విలువైన ఇనుప పైపులు, సిమెంట్ రేకులను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిరీష దేవి మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం చంద్రబాబు నాయుడు సారథ్యంలో అభివృద్ధి పదంలో ముందుకు దూసుకుపోతుందని అదే విధంగా చింతూరు ఏజెన్సీ మండలంలో మండల అధ్యక్షులు జెకెసి ట్రస్ట్ చైర్మన్ జమాల్ ఖాన్ తన సొంత ఖర్చులతో అగ్ని బాధితులకు క్రీడాకారులకు, వరద బాధితులకు, కుటుంబ యజమానులు మృతి చెందిన కుటుంబాలకు తన వంతు సహాయంగా ఆర్థికంగా ఆదుకుంటూ ఉన్నారని, పార్టీ అభివృద్ధికి మరియు ప్రజల శ్రేయస్సును కోరుతూ సంక్షమ పథకాలను అందజేయడంలో జమాల్ ఖాన్ ముందున్నారని కొనియాడారు. తాను కూడా అంబులెన్స్ వాహనాన్ని ఏరియా ఆసుపత్రికి కేటాయించి తన వంతు సహాయంగా ప్రజలకు ఉపయోగపడుతున్నానని అన్నారు. జమాల్ ఖాన్ లాంటి వారిని ఆదర్శంగా తీసుకొని ప్రజలకు చేయూతని ఇవ్వాలని ఆమె ఈ సందర్భంగా సూచించారు.

పోలవరం పరిహారం చెల్లిస్తూ ఏజెన్సీ ముంపు మండలాల ప్రజలకు ధైర్యాన్ని నూరిపోస్తున్న ఏకైక ప్రభుత్వం తెలుగుదేశం కూటమి ప్రభుత్వమేనని ఆమె మరోసారి గుర్తు చేశారు. ప్రజలు వివిధ సమస్యలపై తీసుకువచ్చిన దరఖాస్తులను ఆమె స్వయంగా పరిశీలించి జమాల్ ఖాన్ అభ్యర్థన మేరకు వాటిని అధికారులతో చర్చించి పార్టీ శ్రేణుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు త్వరితగతిన పరిష్కరించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో స్థానిక పెద్దలు తెలుగుదేశం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంకితభావంతోనే మెరుగైన సేవలు



**-పిఓ స్మరణరాజ్**

**అడ్డతీగల, మేజర్ న్యూస్ :** ఏజెన్సీలోని అన్ని ప్రభుత్వ శాఖలు కార్యాలయాల్లో పనిచేస్తున్న ప్రతి ఒక్క ఉద్యోగి అంకితభావంతో తన యొక్క విధులను నిర్వహిస్తేనే మెరుగైన సేవలు ప్రజలకు అందించవచ్చని రంపచోడవరం ప్రాజెక్టు అధికారి స్మరణ రాజు పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన అడ్డతీగలలోని రెవెన్యూ, మండల పరిషత్, వెలుగు, అంగన్వాడి, ప్రభుత్వ ఆసుపత్రి, ఏ టి డబ్ల్యు ఆఫీస్ వంటి కార్యాలయాలతో పాటు వేటమామిడి వద్ద ఏకలవ్య పాఠశాలతో పాటు ప్రభుత్వ నర్సరీని కూడా పరిశీలించి పర్యవేక్షించారు. స్థానిక ఆసుపత్రిలో రోగులకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్క డాక్టర్, సిబ్బంది వచ్చే రోగులకు సకాలంలో మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. రెవిన్యూ శాఖలో రికార్డులను పరిశీలించి పెండింగ్లో ఉన్న భూ సమస్యలను రెవెన్యూ క్లినిక్ ద్వారా పరిష్కరించేందుకు కృషి చేయాలి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అంగన్వాడీ కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని అంగన్వాడీ సెంటర్లలో చంటి పిల్లలకు అందుతున్న సేవలతో పాటు వారి సంరక్షణకు వర్కర్లు తీసుకుంటున్న విధి విధానాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే వెలుగు కార్యాలయంలో మండల సమైక్య మహిళలతో సమావేశం ఏర్పాటు చేసి వారి ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న రుణాలను ఏ విధంగా సద్వినియోగం చేసుకోవాలో సూచించారు. అలాగే సంఘాల పనితీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏకలవ్య పాఠశాలను సందర్శించి బోధన విధానం మరియు మెనూ అమలు తీరుపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వేటమామిడి గ్రామంలో ఉన్న ప్రభుత్వ నర్సరీలో రైతులకు అందించే ఉద్యానవనం మొక్కలను పరిశీలించారు. దాని పరిమితి మరింత పెంచి రైతులకు అవసరమైన ఉద్యాన మొక్కలను సరిపడా ఉత్పత్తి చేసే స్థాయిలో నర్సరీని మెరుగుపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిఓ స్మరణరాజుతో పాటు డిడి రుక్మాంగదయ్య స్థానిక ఎంపీడీవో ఏవీ వి కుమార్, తాసిల్దార్ దొరకయ్య , అడ్డతీగల ఎస్సై వినోద్, వెలుగు ఏపీఎం అప్పారావు, ప్రభుత్వ సూపరిండెంట్ డాక్టర్ సతీష్, అంగన్వాడి సిడిపిఓ ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# సైబర్ నేరాలు చీటింగ్‌పై అవగాహన సదస్సు

**-పండుగకు ఊర్లకు వెళ్లేవారు పోలీస్ వారికి తెలియచేస్తే హౌస్ మానిటరింగ్ చేస్తాం**

**-పెరవలి టు ఎస్సై కే.సౌజన్య**




**పెరవలి, మేజర్ న్యూస్ :** సంక్రాంతి పండుగకు ఊర్లకు గ్రామాంతరం వెళ్లేవారు పెరవలి పోలీస్ వారికి ముందుగా తెలియజేస్తే హౌస్ మానిటరింగ్ చేస్తామని పెరవలి టు ఎస్సై కే సౌజన్య అన్నారు. జనవరి 9వ తేదీ శుక్రవారం తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం తీపర్రు సచివాలయంలో పెరవలి పోలీస్ స్టేషన్ 2 ఎస్సై కే సౌజన్య ఆధ్వర్యంలో స్వచ్ఛ సంక్రాంతి స్వచ్ఛ పంచాయతీ పై సైబర్ నేరాలపై గ్రామసభ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హౌస్ మానిటరింగ్ పనిచేసే విధానాన్ని ఆమె వివరించారు అదేవిధంగా పండుగకు జూదాలు, గుండాట, పేకాటలుపై కఠిన చర్యలు తీసుకుంటామని వాటికి దూరంగా ఉండాలని ఆమె అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామస్తులు తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. ఈ సమావేశంలో గ్రామ సర్పంచ్ శ్రీదేవి, పంచాయతీ కార్యదర్శి సుస్మా,బిజెపి నాయకులు సింహాద్రి సత్యనారాయణ, జనసేన నాయకులు ప్రత్తిపాటి ప్రసాద్ కుమార్, తెలుగుదేశం నాయకులు నందమూరి నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సత్యదేవునికి పట్టు వస్త్రములు సమర్పణ



**అన్నవరం, మేజర్ న్యూస్ :** అన్నవరం వీర వెంకట సత్యనారాయణస్వామి, అమ్మవారికి జగ్గంపేట వాస్తవ్యులు వీర వెంకట విజయలక్ష్మి రూ. 90,000లు విలువ గల చీరలు, పంచలు దేవస్థానం కార్యనిర్వహణాధికారి వీర్ల సుబ్బారావుకి అందజేశారు.

## అల్లూరి క్రికెట్ టోర్నీ ప్రారంభం



**అడ్డతీగల, మేజర్ న్యూస్ :** ప్రతి సంవత్సరం మండల కేంద్రమైన అడ్డతీగలలోని స్థానిక జూనియర్ కళాశాల వద్ద నిర్వహించే అల్లూరి సీతారామరాజు క్రికెట్ మెమోరియల్ టోర్నమెంట్ శుక్రవారం అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. తెలుగుదేశం పార్టీ యువ నేత బీరా బాలయోగి ఆధ్వర్యంలోని యూత్ నిర్వహించే ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని వేటమామిడి హోసన్నా విద్యసంస్థల ఫౌండర్ సందీప్‌తో పాటు అడ్డతీగల సీఐ నరసింహామూర్తి ఎస్సై వినోద్ బిజెపి రాష్ట్ర సెక్రెటరీ స్వప్న కుమారి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు రమణారెడ్డి , మహిళా నేత బీరా వెంకటలక్ష్మి, స్థానిక సొసైటీ అధ్యక్షుడు హరిబాబు వంటి కూటమి నేతలు ముఖ్య అతిథులుగా హాజరయ్యి ప్రారంభించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు క్రీడా స్ఫూర్తితో వ్యవహరించి టోర్నమెంటును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సంక్రాంతి సందర్భంగా వేరే అసాంఘిక జూద క్రీడలు వైపు వెళ్లకుండా ఇటువంటి టోర్నమెంటులు నిర్వహించడం అభినందించదగ్గ పరిణామమని పేర్కొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సంక్రాంతి సంబరాలు



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** ఏలేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సంక్రాంతి సంబరాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల ఆవరణలో భోగి మంటలు వేసిఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. రంగోలి, గాలి పటాలు, సాంప్రదాయ వస్త్రధారణ, పిండివంటల తయారీ మొదలైన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కళాశాల ఆవరణమంత సంక్రాంతి ఆటపాటలతో విద్యార్థులు సందడి చేశారు.అనంతరం కళాశాల ప్రిన్సిపల్ డా.డి.సునీత విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సంక్రాంతి అనేది మన భారతీయ సంస్కృతి,సంప్రదాయాలను ప్రతిబింబించే మహత్తర పండుగని రైతుల కష్టానికి ఫలితం దక్కే ఈ పండుగ మన జీవితాల్లో ఆనందం,సౌభాగ్యం,ఐక్యతను నింపుతుందని , భోగి,సంక్రాంతి, కనుమల ద్వారా కుటుంబ సభ్యుల మధ్య ప్రేమాభిమానాలు మరింత బలపడతాయని .ఈ పవిత్ర పర్వదినం సందర్భంగా విద్యార్థులు క్రమశిక్షణ,కష్టపడే తత్వం,నైతిక విలువలను అలవర్చుకొని సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని కోరారు. అందరికీఆరోగ్యం,శాంతి,సంతోషం,అభివృద్ధిని ప్రసాదించాలని ఈ సంక్రాంతి దేవుని ఆశీస్సులతో నిండివుండాలని కోరారు. ఈ సందర్భంగా అధ్యాపకులకు, విద్యార్థులకు, సిబ్బందికి, తల్లిదండ్రులకు, ప్రజలందరికీ హృదయపూర్వక సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ కె.వెంకటేశ్వర రావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. ప్రయాగ మూర్తి ప్రగడ అధ్యాపకులు విరామరావు,కె.సురేష్. డా.శివప్రసాద్, వీరభద్ర రావు,ఎస్కే మదీనా,శ్రీలక్ష్మి,డా.కె.బంగార్రాజు, మేరీ రోసిలిన,పుష్పా, సతీష్,అధ్యాపకేతర సిబ్బంది సత్యనారాయణ,ధర్మ రాజు,దివ్య, రామలక్ష్మ కమల,కళావతి,విద్యార్ధిని విద్యార్ధులు పాల్గొన్నారు.

# అధికారులు ప్రోటోకాల్ పాటించడం లేదు - జెడ్పిటిసి జ్యోతి



రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : మండలంలోని అధికారులు ప్రభుత్వ కార్యక్రమాలకు ప్రజా ప్రతినిధులను ఆహ్వానించకుండా ప్రోటోకాల్ ఉల్లంఘి స్తున్నారని స్థానిక జడ్పిటిసి బడుగుల జ్యోతి ఆరోపి ంచారు. శుక్రవారంలోని మండలం జడ్డంగి గ్రామంలో ప్రభుత్వ హాస్పిటల్ నందు ఆయుష్ హాస్పిటల్ భవనం నిర్మాణ పనులు కోసం ఎమ్మెల్యే శిరీష దేవి శంకుస్థాపన పనులు ప్రారంభించడం జరిగిందని ఈ కార్యక్రమనికి రాజవొమ్మంగి జడ్పిటిసి సభ్యురాలు వడుగుల జ్యోతి అయిన నన్ను శంకుస్థాపన కార్యక్రమానికి పిలవకుండా కార్యక్రమం చేయడం జరిగిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఆసుపత్రికి 100 మీటర్ల దూరంలో నివాసం ఉన్న నన్ను అధికారులు పిలవకపోవడం అధికారులు నిర్లక్ష్యము లేక పిల వడం ఇష్టం లేదో తెలియడం లేదని గతంలో కూడా జడ్డంగి గ్రామంలో మార్కెటింగ్ బిల్డింగు ప్రారంభోత్సవానికి తమను ఆహ్వానించలేదని ఆరోపించారు. ఇటీవల కాలంలో రాజవొమ్మంగి శివాలయం దగ్గరలో సిసి రోడ్డు వేయటానికి శంకుస్థాపన కార్యక్రమానికి కూడా పిలవలేదు లోదొడ్డి పంచాయతీలో కూడా రోడ్లకు శంకుస్థాపన చేశారని కనీసం ఈ అధికా రులకు ప్రజాప్రతినిధులకు ప్రోటోకాల్ పాటించాలని తెలుసో తెలియదో అర్థం కావడం లేదని జడ్పిటిసి జ్యోతి మండిపడ్డారు. మండలంలో ప్రజల ఒదరు తమ ఓటేసి గెలిపించి ప్రజాప్రతినిధులుగా ఎన్నుకోవడం జరిగిందని ప్రభుత్వ అధికారులు కావాలనే అవమానిస్తున్నారని ప్రభుత్వ కార్యక్రమం జరిగిన ప్రతిసారి అధికారులు కావాలని అవమానించడం పరిపాటయిందని ఈ విషయంపై జిల్లా కలెక్టర్ వారికి ఫిర్యాదు చేయనున్నట్లు ఆమె పత్రిక ముఖంగా తెలియజేశారు.

అలానే ఈ కార్యక్రమానికి జడ్డంగి సర్పంచ్ కొంగర మురళీకృష్ణ, ఎంపీటీసీ కానెం అచ్చియమ్మలను పిలవకుండా అవమా నించి ప్రోటోకాల్ ఉల్లంఘించారని స్థానిక సర్పంచ్ కొంగర మురళీకృష్ణ ఆరోపించారు. ఈ విషయమై సంబంధిత అధికారులపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన మీడియాకు తెలిపారు.

# అంగన్వాడి హెల్పర్లకు సన్మానం



**అడ్డతీగల, మేజర్ న్యూస్ :** విధి నిర్వహణలో సుదీర్ఘ కాలం పాటు విశేష సేవలందించి పదవీ విరమణ పొందిన అంగన్వాడి హెల్పర్లకు సిడిపిఓ క్రాంతి సొంత ఖర్చులతో ఘనంగా సత్కరించారు. వెదురునగరం హెల్పర్ జి.లక్ష్మి, ఉట్లపాలెం హెల్పర్ పి. చెల్లయమ్మ, డి.రామవరం హెల్పర్ ఎల్. కాసులమ్మలకు సిడిపివో క్రాంతి సాలువా కప్పి, చీరలు అందించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విధి నిర్వహణలో పనిచేసిన అంతకాలం చిన్నపిల్లల పట్ల అత్యంత శ్రద్ధాసక్తులతో సేవలందించిన వీరి కృషి మరువలేవని వీరిని ఆదర్శవంతంగా తీసుకొని మిగిలిన వారు కూడా అంకితభావంతో విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్లు స్వర్ణ లత, సుందరి, అరుణలత, బాపనమ్మ, బ్లాక్ కోఆర్డినేటర్ రవిరాజా, అంగన్ వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

# పెరవలి పీహెచ్సీలో గర్భిణీలకు వైద్య పరీక్షలు



**పెరవలి, మేజర్ న్యూస్ :** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పెరవలి నందు ప్రతి నెల తొమ్మిదో తారీఖు జరిగే ప్రధానమంత్రి మాతృత్వ సురక్షిత అభియాన్ ప్రోగ్రాంలో భాగంగా జనవరి 9 వ తేదీ శుక్రవారం తణుకు రత్నా నర్సింగ్ హెూమ్ నుండి డాక్టర్ అమృత ఎం.డి గైనిక్ ఈ రోజు పెరవలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు వాలంటరీగా విచ్చేసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న అన్ని గ్రామాల నుండి వచ్చినటువంటి 35 మంది గర్భిణీలకు ఉచిత ఆరోగ్య పరీక్షలు చేసి వారికి తగిన వైద్యం మరియు ఆరోగ్య సలహాలు అందించారని పెరవలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రాజనాల ప్రసాద్ తెలియజేశారు.

# మూలారెడ్డి విగ్రహ ఆవిష్కరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు

– ఆదర్శప్రాయుడు మూలారెడ్డి – నేటి యువతకు మూలారెడ్డి ఆదర్శం



**అనపర్తి, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక సభ్యులు మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ శ్రీ నల్లమిల్లి మూలారెడ్డి విగ్రహాన్ని శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆవిష్కరించారు. నల్లమిల్లి మూలారెడ్డి అభిమానులు, టిడిపి శ్రేణులు ఏర్పాటు చేసిన మూలారెడ్డి విగ్రహాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవిష్కరించి, పుష్పమాలవేసి నివాళులర్పించారు. ముందుగా మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం నల్లమిల్లి మూలారెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు మాట్లాడుతూ మూలారెడ్డి ఆదర్శప్రాయుడని, నేటి యువతకు మూ లారెడ్డి ఆదర్శమని, పదవి ఉన్న లేకపోయినా నిరంతరం ప్రజలకు అండగా నిలిచి ప్రజల హృదయాలలో మూలారెడ్డి సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారని కొనియాడారు. మూలారెడ్డి తనయుడు అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ తన తండ్రి గారి అభిమానులు అందరూ కలిసి విగ్రహం ఏర్పాటు చేయడం, నా తండ్రి గారి విగ్రహాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆవిష్కరించడం చాలా సంతోషమని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ బాలయోగి, మాజీ మంత్రి గోరట్ల బుచ్చయ్య చౌదరి, అనపర్తి టిడిపి నాయకులు నల్లమిల్లి మనోజ్ రెడ్డి, అనపర్తి మండలం టిడిపి అధ్యక్షులు కొవ్వూరి శ్రీనివాసరెడ్డి,(దత్తుడు శ్రీను ) వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ సూర్యకుమారి, సీనియర్ టిడిపి నాయకులు శిరసపల్లి నాగేశ్వరరావు, కర్రి వెంకటరామారెడ్డి, ద్వారంపూడి తాతారెడ్డి, సత్తి దేవానంద రెడ్డి, చింతా ప్రకాష్ రెడ్డి, గోదావరి డెల్టా వైస్ చైర్మన్ సుధాకర్ రెడ్డి, జిల్లా టిడిపి ఉపాధ్యక్షురాలు కర్రీ శేషారత్నం, మాజీ ఎంపీపీ బేరా వీణమ్మ, నియోజకవర్గ టిడిపి మహిళా అధ్యక్షురాలు పోతంశెట్టి సుభాషిని, ఎన్డీఏ కూటమి ప్రతినిధులు, మూలారెడ్డి అభిమానులు పాల్గొన్నారు.

## పారిశుధ్య నిర్వహణపై పవన్ కళ్యాణ్ అసంతృప్తి

– ఎప్పుడూ రాజకీయాలేనా... ప్రజా సమస్యలు పట్టవా..

– నేనే స్వయంగా చీపురు పట్టి తుడవాలా...

– పిఠాపురం ఎమ్మెల్యే, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** పిఠాపురంలో పారిశుధ్య నిర్వహణపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా మొదటి రోజు వేడుకల్లో పాల్గొన్న పవన్ కళ్యాణ్ స్థానిక మోహన్ నగర్ కాలనీలో మంత్రి నారాయణతో కలిసి పర్యటించారు. స్థానిక ప్రజలను కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కాలనీలో నెలకొన్న సమస్యలను పరిశీలించారు. పారిశుధ్య నిర్వహణపై అసంతృప్తి వ్యక్తం చేశారు. డీసిసిబీ చైర్మన్ తుమ్మల బాబు, పిఠాపురం మున్సిపల్ కమీషనర్ కనకారావు పై సీరియస్ అయ్యారు. రాజకీయంగా ఫిర్యాదులు చేయడం తప్ప పిఠాపు రంలో సమస్యలు పట్టవా...? నేను చీపురు పట్టి తుడవాలా అంటూ ప్రశ్నించారు. గుడ్ మార్నింగ్ పిఠాపురం ప్రోగ్రాం చేస్తానంటూ తుమ్మల బాబు సమాధానమివ్వడంతో... కాలనీ లు అంత చెత్తగా ఉంటే అటువంటి కార్యక్రమాలు ఏంటి...? ఇంత అపారిశుద్ధ్యంగా ఉన్న ప్రాంతంలో ప్రజలు ఎలా ఉంటారు...? నేను అయితే ఇక్కడ ఉండలేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాడా ప్రకటించి ఉపయోగం ఏమి ఉందని, అవసం మైతే రాజకీయ అడ్మినిస్ట్రేషన్ నిర్ణయాలు తీసుకోలేరా...? ఎన్ని రోజుల్లో ఈ సమస్యను క్లియర్ చేస్తారంటూ ఇంచార్జ్ కలెక్టరు అపూర్వ భరత్ ప్రశ్నించగా... నెల రోజుల్లో క్లియర్ చేస్తానంటూ కలెక్టర్ సమాధానమిచ్చారు.

## ఆరోగ్యకర సమాజమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

– ఎమ్మెల్యే శిరీష దేవి

– జడ్డంగిలో రూ.15 లక్షలు వ్యయంతో ఆయుష్మాన్ ఆయుర్వేద భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్:** ఆరోగ్యకర సమాజమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి అన్నారు. మండలంలోని జడ్డంగి పిహెచ్సి ఆవరణలో రూ 15 లక్షల వ్యయంతో నిర్మించిన ఆయుష్మాన్ ఆయుర్వేద భవన నిర్మాణానికిరంపచోడవరం ఎమ్మెల్యే,రాష్ట్ర ఎస్టిసంక్షమ కమిటీ చైర్ పర్సన్ మిరియాల శిరీష దేవి శంకుస్థాపన చేశారు. ఆంధ్రప్రదేశ్ మెడికల్ అండ్ హెల్త్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ద్వారా నిధులు మంజూరైనట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరోగ్యకర సమాజమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, దానికనుగుణంగా ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ చేస్తున్నట్లు ఆమె తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో అన్ని ఆసుపత్రులు అభివృద్ధికి మా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని అందరూ ఆరోగ్యకరంగా ఉండడానికి ప్రభుత్వ ఆసుపత్రుల సేవలు పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు గణజాల తాతారావ్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి వాసంశెట్టి గంగాధర్, మండల తెలుగుయువత అధ్యక్షుడు బారంగి అనుదీప్, చెక్కా పండుబాబు, కంటపురెడ్డి వీరబాబు(శ్రీను),చిలకచర్ల వీరబాబు, లకంసాని మల్లిబాబు, చలుమర్తి బన్ను, చవలా కుమార్ బాబు,మార్కెట్ కమిటీ డైరెక్టర్ గట్టి మాణిక్యం, చిక్కాల చిన్న, ఎలిసెట్టి అప్పన్న మరియు పంచాయతీ కార్యదర్శి నాగేష్, ఆయుర్వేద వైద్యులు, సిబ్బంది, ప్రాథమిక ఆరోగ్యకేంద్ర సిబ్బంది మరియు అసిస్టెంట్ ఇంజనీర్, ఆంధ్రప్రదేశ్ మెడికల్ హెల్త్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ పాల్గొన్నారు. పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ చినబాబు ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

# సంక్రాంతి పండుగ మన భారతీయ సంస్కృతి






**– కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీదేవి**
**– కొత్తూరు టిడ్కో గృహాల్లో ఘనంగా మన ఇల్లు**
**– మన సంక్రాంతి సంబరాలు.**

**రామచంద్రపురం,మేజర్‌న్యూస్ :** భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే అత్యంత ముఖ్యమైన పండుగ సంక్రాంతి అని కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవిలు పేర్కొన్నారు. రామచంద్రపురం కొత్తూరులోని టిడ్కో గృహ సముదాయంలో జరిగిన మన ఇల్లు- మన సంక్రాంతి సంబరాల్లో ఇరువురు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ప్రజలంతా కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా జరుపుకునే సంక్రాంతి పండుగ సమాజంలో ఐక్యత, సోదరభావం, పరస్పర ప్రేమను పెంపొందిస్తుందని అయన అన్నారు. భోగి, సంక్రాంతి, కనుమ అనే మూడు రోజుల పండుగులు మన గ్రామీణ జీవనశైలిని, పశుసంపద ప్రాధాన్యతను గుర్తుచేస్తాయని తెలిపారు. మన సాంప్రదాయాలు, ఆచారాలు, సంస్కృతిని కాపాడుకుంటూ పండుగలను శాంతియుతంగా, సంతోషంగా జరుపుకోవాలని వాసంశెట్టి సత్యం ప్రజలకు పిలుపునిచ్చారు. మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి మాట్లాడుతూ నేటి యువత మన సంప్రదాయాల విలువను అర్థం చేసుకుని ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ హృదయపూర్వక సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంక్రాంతి పండుగ ప్రతి కుటుంబంలో ఆనందం, ఆరోగ్యం, శ్రేయస్సు నింపాలని ఆకాంక్షించారు. అనంతరం వివిధ పోటీల్లో పాల్గొని విజేతలైన వారికి ముఖ్య అతిథులు చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. దీంతో అక్కడ చక్కని పండుగ వాతావరణం నెలకొంది. ఈ సంబరాల్లో మున్సిపల్ కమిషనర్ రాజు, సి ఎల్ టి సి బిందు మాధవి, ఏఈ వివేక్, కూటమి పార్టీ నాయకులు గరికపాటి సూర్యనారాయణ, కొండేపూడి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ విజ్ఞాన జ్యోతి పాఠశాలలో సంక్రాంతి సంబరాలు



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** స్థానిక శ్రీ విజ్ఞానజ్యోతి పాఠశాలలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈసంబరాల సందర్భం విద్యార్థుల చే పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

అనంతరం భోగి మంటలు హరిదాస కీర్తనలు తదితర కార్యక్రమాలతో సంక్రాంతి సంబరాలు వైభవంగా నిర్వహించారు. ఈకార్యక్రమం పాఠశాల కరస్పాండెంట్ కిల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సంబరాల్లో పాఠశాల ప్రిన్సిపల్ కిల్లి ఉమాదేవి, ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కోనసీమ గుండెల్లో ధైర్యం నింపిన సీఎం





**– ఇరుసుమండ 'బ్లో అవుట్' పై చంద్రబాబు మెరుపు సర్వే!**

**ఉమ్మడి గోదావరి జిల్లాలో సూర్య బ్యూరో :** కోనసీమ ప్రజలను భయాందోళనలకు గురిచేస్తున్న ఇరుసుమండ బ్లో అవుట్ ఘటనపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తక్షణమే స్పందించారు. శుక్రవారం ఉదయం ముఖ్యమంత్రి ఏరియల్ సర్వే ద్వారా ప్రభావిత ప్రాంతాలను పరిశీలించి, పరిస్థితి తీవ్రతను స్వయంగా అంచనా వేశారు. ఆకాశ మార్గం నుండి మంటల ఉధృతిని, పరిసర గ్రామాల భద్రతను పర్యవేక్షించిన సీఎం, అనంతరం అధికారులతో అత్యున్నత స్థాయి సమీక్ష నిర్వహించారు.

**ప్రజా క్షేమమే ప్రథమ ప్రాధాన్యం..** సమీక్ష సమావేశంలో సీఎం చంద్రబాబు నాయుడు కీలక ఆదేశాలు జారీచేశారు. యుద్ధ ప్రాతిపదికన చర్యలు గ్యాస్ లీకేజీని అరికట్టేందుకు దేశంలోని అత్యుత్తమ సాంకేతిక నిపుణులను రంగంలోకిదించాలనిఓఎన్‌జిసి అధికారులను ఆదేశించారు.

**– రక్షణ కవచం..** స్థానిక ప్రజలకు ఎటువంటి ప్రాణ,ఆస్తి నష్టం జరగకుండా ముందస్తుగా సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, వారికి అవసరమైన అన్ని వసతులు కల్పించాలని కలెక్టర్ మహేష్ కుమార్‌ను ఆదేశించారు.

**– బాధిత రైతాంగానికి భరోసా..** పంట పొలాలు దెబ్బతిన్న రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని, నష్టపరిహారం విషయంలో ఎవరూ ఆందోళన చెందవద్దని భరోసా ఇచ్చారు.

**క్షేత్రస్థాయిలో సమన్వయం..** అమలాపురం ఎంపీ హరీష్ మాధుర్ మరియు జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్‌లతో కలిసి ఓఎన్‌జీసీ ఉన్నతాధికారులతో సీఎం సుదీర్ఘంగా చర్చించారు. 1995 నాటి పాశర్లపూడి బ్లో అవుట్ వంటి విపత్తులు పునరావృతం కాకుండా, శాశ్వత భద్రతా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

"కోనసీమ ప్రజల ప్రాణాలకు ముప్పు రానివ్వం. ఎంతటి ఖర్చయినా, ఎన్ని వనరులు అవసరమైనా సరే.. ఈ బ్లో అవుట్‌ను అతి త్వరగా నియంత్రిస్తాం." – ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

**ప్రజల నుండి హర్షం..**

ముఖ్యమంత్రి స్వయంగా వచ్చి పరిస్థితిని పర్యవేక్షించడంతో స్థానిక ప్రజల్లో ధైర్యం నెలకొంది. "ప్రమాదం జరిగిన వెంటనే సీఎం స్పందించడం, స్వయంగా ఏరియల్ సర్వే చేసి అధికారులను పరుగులు పెట్టించడం మాకు నమ్మకాన్ని ఇస్తోంది" అని ఇరుసుమండ గ్రామస్తులు పేర్కొంటున్నారు. అధికారుల చర్చా సమావేశంలో ఎంపీ హరీష్ మాధుర్, కలెక్టర్ మహేష్ కుమార్, ఓఎన్జీసీ కీలక అధికారులు ఉన్నారు.

## జన విజ్ఞాన వేదిక క్యాలెండర్ ఆవిష్కరణ



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** 2026 జన విజ్ఞాన వేదిక (జెవివి) క్యాలెండర్, డైరీ పోలవరం జిల్లా గిరిజన సంక్షేమ శాఖ డిడి రుక్మాండయ్య ఆవిష్కరించారు. ఈసందర్భంగా డిడి మాట్లాడుతూ జే.వి.వి. అనేది ఆంధ్రప్రదేశ్‌లోని ప్రజాశాస్త్ర ఉద్యమ సంస్థ అని, శాస్త్రీయ సమాజ నిర్మాణం కోసం పనిచేస్తుందని చెకుముకి 2025 సంవత్సరం సంబరాలు చక్కగా నిర్వహించారని కొనియాడారు. అదే విధంగా శ్రీ జి గడిపే విశ్వరాజ్, జెవివి గౌరవ అధ్యక్షులు మరియు ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ పోలవరం జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ గంజాయి ప్రభావం రాష్ట్రంలో రోజురోజుకు పెరిగిపోతుందని పెరగడమే కాక ఆనందంగా గడుపుతున్న కుటుంబాల్లో అలజడి సృష్టిస్తుందని, ఎంతోమంది యువత జీవితాలలో చీకటి నింపుతోందని, పాఠశాలలు, కళాశాలలు పరిసరాలలో గంజాయి విక్రయాలు చేసేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, దీని మీద జనవిజ్ఞాన వేదిక పోలవరం జిల్లా తరపున అవగాహన క్యాంపులు నిర్వహిస్తామని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం మండల యుటిఎఫ్ అధ్యక్షులు ఆర్.సనాతన బాబు, ముర్ల శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం

**– ఎమ్మెల్యే బండారు సత్యానందరావు**



**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :** గ్రామాల్లో ప్రజల సమస్యల సత్వర పరిష్కారమే లక్ష్యంగా ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. శుక్రవారం మండలంలోని లొల్లలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ప్రజలు అధికసంఖ్యలో హాజరై తమ పిర్యాదులను, వినతులను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అధికారులతో మాట్లాడి పలు సమస్యలను అక్కడికక్కడే ఎమ్మెల్యే పరిష్కరించారు. సమస్యల పరిష్కారానికి ఏర్పాటు చేసిన ప్రజా దర్బార్‌ను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యేసూచించారు. అధికారులు ప్రజలకు జవాబు దారిగా ఉండాలన్నారు. కార్యక్రమంలో భాగంగా మొత్తం 30 వినతులు అందాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న సమస్యల పరిష్కారానికి ప్రజా దర్బార్ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని దీనిని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి.కే.ఎస్.ఎస్. వెంకట్ రామన్, సర్పంచ్ కాయల జగన్నాథం, మొక్కపెల్లి శ్రీరామచంద్రమూర్తి, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## సంక్రాంతి క్రికెట్ టోర్నమెంట్లో యువకుడి మృతి



**రంపచోడవరం, మేజర్‌న్యూస్ :** సంక్రాంతి క్రికెట్ టోర్నమెంట్‌లో ఆడుతున్న ఒక గిరిజన యువకుడు ఆకస్మికంగా మృతి చెందడం పలువురిని కలచివేసింది. దేవీపట్నం మండలం పరగసానిపాడు గ్రామంలో శుక్రవారం ఈ సంఘటన విషాదాన్ని నింపింది. సంక్రాంతి పండుగ సందర్భంగా పరగసానిపాడు గ్రామంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్లో పాల్గొనేందుకు వచ్చిన రాజు అనే యువకుడు ఆట మధ్యలో పరుగులు తీసిన తర్వాత దాహం వేస్తుందని మంచినీళ్లు తాగి అస్వస్థతకు గురైనట్లు స్థానికులు తెలిపారు.

వెంటనే సమీపంలోని వైద్యశాలకు తీసుకెళ్లినప్పటికీ అప్పటికే రాజు మృతి చెందినట్లు తెలిసింది. క్రికెట్ ఆడేందుకు వచ్చిన యువకుడు మృత్యువాత పడడంతో మైదానంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు...

-మూడు రోజుల వేడుకలకు శ్రీకారం చుట్టిన డీసీఎం పవన్ కళ్యాణ్
-అచ్చ తెలుగు సంస్కృతిని ఆవిష్కరించిన సంక్రాంతి సంబరాలు
-ఆకట్టుకున్న జానపద కళారూపాలు, శాస్త్రీయ నృత్యరీతులు
-గోపూజలు చేసి, హరిదాసుల కీర్తనలు ఆస్వాదించిన పవన్ కళ్యాణ్
-సీమంతం, భోగి పళ్ల మహోత్సవాల్లో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి



పిఠాపురం, మేజర్ న్యూస్ : పిఠాపురంలో మొదటి రోజు సంక్రాంతి వేడుకలు అంబరాన్ని అంటాయి. ఈ నెల 9 నుండి 11వ తేదీ వరకు పిఠాపురంలో నిర్వహిస్తున్న ముందస్తు సంక్రాంతి సంబరాల మొదటి రోజు వేడుకలను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ప్రతి అడుగు తెలుగింటి సంప్రదాయం, సంస్కృతి ఉట్టిపడగా.. పల్లె పదాలు, ప్రగతి వీచికలు అన్ని ఒకే వేదికపై ఆవిష్కృతం కాగా... డప్పుల శబ్దాల సందళ్లు, పల్లెపడుచుల కోలాటాల కోలాహలం మధ్య సంక్రాంతి వేడుకలు ప్రారంభమయ్యాయి. సంప్రదాయబద్ధంగా గో ఆరాధన చేసి, రంగవల్లులు తీర్చిదిద్దిన హరివిల్లుల ముంగిట ప్రకృతికి పూజలు నిర్వహించారు. తెలుగు సంస్కృతికి అద్దం పట్టే జానపదుల గీతికలు, శాస్త్రీయ నృత్యాలను ఆహుతులతో కలిసి ఆస్వాదించారు. రాష్ట్ర మంత్రులు నాదెండ్ల మనోహర్, పొంగూరు నారాయణ, కందుల దుర్గేష్‌తో కలిసి సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సందర్శించారు. మన హస్తకళల శైలిని పరిశీలించారు. హరిదాసు సంకీర్తనలు, మేళతాళాల మధ్య ఆటలాడే బసవన్నలు, గుండెలపై ధరించిన డప్పుల శబ్దాలతో చిందులేసే తప్పెటగుళ్ల కళాకారుల విన్యాసాలు, లయబద్ధంగా సాగే గరగ నృత్యాలు, శాస్త్రీయ కూచిపూడి నృత్యాలు, చిన్నారుల భవితను కాంక్షించే భోగిపళ్ల మహోత్సవాలు, ప్రకృతికి జీవాన్నిచ్చే గోమాతల పూజలు, హస్త కళల సోయగాల మధ్య అచ్చ తెలుగు పండుగ సంక్రాంతికి పిఠాపురం నుంచి స్వాగతం పలికారు.

పల్లెపడుచుల కోలాటాలు, వీర నాట్యాలు, గిరిజన సంప్రదాయాలకు అద్దం పట్టే కొమ్ము కోయల సందళ్లు అడుగడుగునా స్వాగతం పలుకగా... పవన్ కళ్యాణ్ కళాకారులతో మమేకమవుతూ.. ఆసక్తిగా తిలకిస్తూ కళాకారులను పేరు పేరునా పలుకరిస్తూ.. వారితో ఫొటోలు దిగారు.చేనేత, జౌళి, చేతివృత్తులు, మహిళా, శిశు సంక్షమ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను పవన్ కళ్యాణ్ సందర్శించారు. చేనేత కళాకారులను పలుకరించి స్వయంగా రాట్నం వడికి, మగ్గాన్ని పరిశీలించారు. గర్భిణి స్త్రీలకు సీమంతం వేడుక నిర్వహించారు. చిన్నారులకు బోగి పళ్లు పోసి చిరాయుష్షు కలగాలని ఆశీర్వదించారు. ఏటికొప్పాక లక్క బొమ్మలు, బొబ్బిలి వీణలను పరిశీలించారు. వీణతో తంత్రిని మీటి సంగీత ధ్వనులను ఆస్వాదించారు. రాష్ట్రంలో పర్యాటక కేంద్రాలు, పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు వివరిస్తూ ఏర్పాటు చేసిన పర్యాటక శాఖ స్టాల్‌ను సందర్శించారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం

**– గొల్లలగుంట ప్రజా వేదికలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**

**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** ప్రజా వేదికకు వచ్చే ప్రతి వినతికి పరిష్కారం చూపే బాధ్యత ప్రభుత్వానిదని జగ్గంపేట శాసనసభ్యులు, టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ అన్నారు. జగ్గంపేట మండలం గొల్లలగుంట గ్రామంలో శుక్రవారం ప్రజా వేదిక గ్రీవెన్స్ నిర్వహించారు. ఈ గ్రీవెన్స్‌కు ఇర్రిపాక క్లస్టర్‌లో ఉన్న గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న వారి వారి సమస్యలపై పలు వినతులు అందజేశారు. అందులో సామాజిక ప్రజా సంబంధ సమస్యలు ఎక్కువగా ఉన్నాయి. కొందరు తమ గ్రామాలలో రహదారులు నిర్మించాలని మరికొందరు డ్రైన్లు కావాలని, సామాజిక పెన్షన్లు మంజూరు చేయాలని వినతులు సమర్పించారు. వివిధ సమస్యలపై మొత్తం 133 వినతులు అందాయి. అనంతరం జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజావేదిక నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

ప్రజలకు మరింత చేరువ ఉండి సమస్యల పరిష్కరించాలనిగా ఉద్దేశంతో మండల కేంద్రాల్లో ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. మండల కేంద్రాలు ఏర్పాటు చేస్తున్న ప్రజావేదికకు ప్రజలు భారీ ఎత్తున హాజరవుతున్నారని చెప్పారు. ఈసారి క్లస్టర్లు పరిధిలో ప్రజాదర్బార్లు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు ప్రజలు ఇంత భారీ ఎత్తున ప్రజావేదిక హాజరవుతున్నారంటే సమస్యలు అంత ఎక్కువగా ఉన్నాయన్నదే దానికి



అర్థం అన్నారు. సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేకంగా ప్రభుత్వం ఏర్పాటు చేసింది అన్నారు.

ఈ కార్యక్రమంలో అడపా భరత్, ఎస్వీఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, కొత్త కొండబాబు, మురళి రాజు,పి. బాలనాగు, సర్పంచ్ చీపురుపల్లి రాఘవ,రాయుడు గోవిందు, పడాల రాంబాబు, పడాల బాలాజీ, చిత్రపు బాబు, శేఖర్‌రాజు, అల్లూరి కృష్ణంరాజు, చింతాకుల ఈశ్వరరావు, విద్యా కమిటీ చైర్మన్ నాగదేవి, నక్క వెంకటేష్, ములికి శివకుమార్, గండికోట రామస్వామి, తంగెళ్ల నాగరాజు, ఎడల చిరంజీవి, నక్క పెద్ద వెంకటేశులు, తదితరులు పాల్గొన్నారు.

# పవన్ పర్యటన నేపథ్యంలో దళిత నాయకులు అరెస్ట్

**– దళిత నాయకుల నిర్బంధం సరికాదు : గండేపల్లి రామారావు**



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** పిఠాపురం పట్టణానికి చెందిన దళిత నాయకులు, కౌన్సిలర్లను పోలీసులు శుక్రవారం అదుపులోకి తీసుకుని వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు. గొల్లప్రోలు పోలీస్ స్టేషన్లో ఉన్న దళిత నాయకులను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్ఈసీ మెంబర్ గండేపల్లి రామారావు, పిఠాపురం పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రావుల మాధవరావు తదితరులు పరామర్శించారు. సందర్భంగా గండేపల్లి రామారావు మీడియాతో మాట్లాడుతూ... సంక్రాంతి సంబరాలకు పవన్ కళ్యాణ్ హాజరవుతున్న నేపథ్యంలో దళిత నాయకులను నిర్బంధించడం సరైన పద్ధతి కాదని, శుక్రవారం ఉదయాన్నే దళిత నాయకులు మరియు కౌన్సిలర్ల ఇంటికి వెళ్లిన పోలీసులు కనీసం బట్టలు మార్చుకునే అవకాశం కూడా ఇవ్వకుండా వారిని ఉన్నపళంగా వివిధ పోలీస్ స్టేషన్‌లకు తరలించారని అన్నారు. దళిత నాయకులను పోలీస్ స్టేషన్లో నిర్బంధించి పర్యటన ఎందుకు సాగించాల్సి వచ్చిందో పవన్ కళ్యాణ్ ఆలోచించుకోవాలని హితవు పలికారు. పిఠాపురం చరిత్రలో ఈ తరహా పరిపాలన ఎప్పుడు జరగలేదన్నారు. కూటమి ప్రభుత్వం సాగిస్తున్నారు రెడ్ బుక్కు రాజ్యాంగం వలన పవన్ కళ్యాణ్‌కి చెడ్డ పేరు విషయాన్ని పవన్ కళ్యాణ్ గుర్తించాలని కోరారు.కాగా.. ఉదయం గొల్లప్రోలు స్టేషన్లో నిర్వహించిన దళిత నాయకులను కౌన్సిలర్లను సాయంత్రం విడిచిపెట్టారు.

## వాటర్ గీజర్లను బహూకరించిన ఆర్డీవో శ్రీకర్



**కొత్తపేట,మేజర్ న్యూస్ :** హాస్టల్ విద్యార్థులు శీతాకాలం సమస్యలను అధిగమించేందుకు స్థానికంగా ఉన్న సాంఘిక సంక్షేమ వసతి గృహాలకు వాటర్ గిజర్లను కొత్తపేట ఆర్డీవో పి.శ్రీకర్ బహుకరించారు. అలాగే విద్యార్థుల శ్రేయస్సు కోరుతూ, మెరుగైన విద్యా ప్రమాణాలు పెంపొందించుటకు, పాఠ్య పుస్తకములతో పాటు, సమకాలినా అంశంలు మరియు వర్తమాన వ్యవహారములపై అవగాహనా కలిగించే విధంగా జనరల్ నాలెడ్జి, కరెంట్ అఫైర్స్ పుస్తకాలను విద్యార్థినీ, విద్యార్థులకు అందజేశారు. ప్రతి విద్యార్థి సంక్రాంతి శెలవులను సార్ధకం చేసుకొని పలు అంశాలపై అవగాహన చేసుకోవాలని సూచించారు. యోగక్షేమాలను ఆర్డీవో శ్రీకర్ అడిగి తెలుసు కున్నారు. పుస్తకాలు, వాటర్ గీజర్ల వితరణపై విద్యార్థినీ విద్యార్థులు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలను తెలియజేసారు. ఈ కార్యక్రమములో తహశీల్దార్ డి.రాంబాబు, వసతి గృహముల వార్డె న్లు, ఇతర సిబ్బంది మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అంతరించిపోతున్న కళలకు జీవం పోయాలి

**– పీఠికాపుర సంక్రాంతి సంబరాలలో మంత్రి కందుల దుర్గేష్**



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** అంతరించిపోతున్న ప్రాచీన కళలను కాపాడటానికి, చేతివృత్తులను ప్రోత్సహించి మన సాంస్కృతిక వైభవాన్ని పునర్జీవింపజేయడానికే 'పీఠికాపుర సంక్రాంతి సంబరాలను' నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీశాఖ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. పిఠాపురంలో ఘనంగా ప్రారంభమైన ఈ వేడుకల్లో ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్‌తో కలిసి మంత్రి దుర్గేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ... ఈ సంబరాల్లో తోలుబొమ్మలాట, తప్పెటగుళ్ళు, హరికథ, బుర్రకథ, జముకులాట వంటి అరుదైన కళారూపాలను ప్రదర్శించడం ద్వారా మన వారసత్వాన్ని ప్రపంచానికి చాటిచెబుతున్నామన్నారు. కొండపల్లి బొమ్మలు, చేనేత వస్త్రాల స్టాళ్లను ఏర్పాటు చేసి హస్తకళాకారులకు అండగా నిలిచామని తెలిపారు. పంచాయతీరాజ్ మంత్రిగా ఒకే రోజు రికార్డు స్థాయిలో గ్రామసభలు నిర్వహించడం, 'పల్లె పండుగ' ద్వారా గ్రామీణ రహదారుల నిర్మాణం చేపట్టడం విప్లవాత్మకమని, గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన జల్ జీవన్ మిషన్ నిధులను వినియోగించి ఉభయ గోదావరి మరియు ప్రకాశం జిల్లాల తాగునీటి కష్టాలను తీర్చేందుకు 'అమరజీవి జలధార వాటర్ గ్రిడ్ణ ప్రాజెక్టుకు నిడదవోలు నియోజకవర్గంలోని పెరవలి వేదికగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ శ్రీకారం చుట్టారని తెలిపారు. ఏపీని ప్రపంచ స్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడంలో పరిపాలన దక్షదైన సీఎం చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి సూచనలు దిశానిర్దేశం చేస్తున్నాయని, పర్యావరణం మరియు ఎకో టూరిజంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామని వివరించారు. కూటమి ప్రభుత్వం నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా పేదరికం లేని సమాజం కోసం అందరూ భాగస్వాములు కావాలని మంత్రి కందుల దుర్గేష్ పిలుపునిచ్చారు. రాష్ట్రాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా పయనింపజే యాలన్న ఆలోచనతో ఉన్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు అందరం బలం అందించాలని కోరారు. చేసే ప్రతి కార్యక్రమం ముందుకు తీసుకెళ్లడానికి అందరి సహకారం అవసరమన్నారు.